TIMES OF VARTHA (28-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/28/2025 6:18 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ మంగళవారం, 28 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 172 పేజీలు 09 వెల : 6/-


# బీజేపీ ఆర్ఎస్ఎస్ చేతుల్లో రాజ్యాంగానికి అవమానం

## కేంద్రపాలకులనుంచి రక్షించాలి : కాంగ్రెస్ కార్యకర్తలకు రాహుల్‌గాంధీ పిలుపు



**భోపాల్ :** బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేత అవమానాలకు గురవుతున్న రాజ్యాంగాన్ని ఎలాంటి త్యాగాలు చేసైనా రక్షించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జరిగిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను రాహుల్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ ఇవ్వలేదని చెప్పిన మోహన్ భగవత్ తద్వారా అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించారని రాహుల్ విమర్శించారు. అంబేద్కర్ కృషిని, ఆయన రక్తం, చెమటను మోహన్ భగవత్ నేరుగా అవమానించారని, దాడి చేశారని రాహుల్ విమర్శించారు. అలాగే, అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవంతోనే 'నిజమైన స్వాతంత్ర్యం' వచ్చిందని మోహన్ భగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు 'రాజద్రోహం', 'ప్రతీ భారతీయుడికి అవమానం'గా గాంధీ విమర్శించారు. అలాగే, ఈ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్‌లో అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు. మహాకుంభ మేళాలో కెమెరాలో కనిపించేందుకే బిజెపి నాయకులు స్నానాలు చేస్తున్నారని ఖర్గే విమర్శించారు.



## కేటీఆర్‌కు ఆవేశమెక్కువ.. ఆలోచన తక్కువ..

### మా రేవంత్.. చింతమడక సీఎం కాదు: మంత్రి సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'సీఎం రేవంత్ రెడ్డి కొత్త పథకాలను ఒక్క గ్రామానికే పరిమితం చేస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భ్రమపడుతున్నారని, ఆయనకు ఆవేశం ఎక్కువ ఆలోచన తక్కువ' అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ధనసరి అనుసూయ సీతక్క విమర్శించారు. పథకాలు రాని గ్రామాలు రణరంగంగా మారుతాయని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు సోమవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. నూతన పథకాలతో గ్రామాల్లో పండగ వాతావరణం కన్పిస్తుంటే బీఆర్ఎస్ నేతలు ఓర్వ లేకపోతున్నారని విమర్శించారు. ఒక గ్రామంలో పథకాల అమలును లాంఛనంగా మొదలు పెట్టి.... ఇతర గ్రామాలకు విస్తరిస్తారన్న ఇంగితజ్ఞానం లేకపోతే ఎలాగని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే కేటీఆర్ పని అని మండిపడ్డారు. బీఆర్ఎస్ లాగా ఎన్నికల లబ్ధి కోసం తాము పథకాలు అమలు చేయడం లేదన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షిస్తాం

- గజినీ మహమ్మద్ తరహాలో రాజ్యాంగంపై మోడీ దాడి మార్చడానికి
- విఫల యత్నాలు మోడీ ప్రయత్నాలను పసిగట్టిన రాహుల్
- రాజ్యాంగ పరిరక్షణకే ఆయన పోరాటం బిజెపి కాదు..అది బ్రిటిష్
- జనతా పార్టీ ఇండోర్‌లో జరిగిన జై సంవిధాన్ ర్యాలీలో సిఎం రేవంత్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాజ్యాంగాన్ని మార్చాలని ప్రధాని నరేంద్ర మోడీ కుట్ర చేస్తున్నారని ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన రాజ్యాంగాన్ని మార్చాలనే ప్ర యత్నాల్లోనే ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. అయితే రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారని సిఎం అన్నా రు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజనీ మహమ్మ ద్ హిందుస్తాన్ ను దోచుకోవడానికి ప్రయత్నించినట్లు, రాజ్యాంగాన్ని మార్చాలని మోడీ ప్ర యత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. కానీ, ఆయన ప్రయత్నం ఫలించడం లేదన్నారు. ఆ నాడు బ్రిటిషర్ల నుంచి మహాత్మాగాంధీ దేశాన్ని రక్షించినట్లు భారతీయ జనతాపార్టీ పేరుతో చలామణి అవుతున్న బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ గాంధీ నిలబడ్డారన్నారు. ఈ యుద్ధంలో మనమంతా రాహుల్ గాంధీతో కలిసి నడవాలన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని ఇది ఇది ఒక యుద్ధం ఆ యన అన్నారు. ఈ యుద్ధం గాంధీ పరివార్‌కు గాడ్సే పరివార్ మధ్య జరుగుతుందన్నారు. గాడ్సే పరివార్ వైపు నుంచి మోడీ, గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్ గాంధీ పోరాడుతున్నారని అందుకే మనమంతా గాంధీ పరివార్‌గా రాహుల్ గాం ధీకి మద్దతుగా నిలబడాలన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్

- యాజమాన్యానికి జేఏసీ నేతల నోటీస్
- 15 రోజుల్లో సమ్మె తేదీ ప్రకటన
- నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి
- విద్యుత్ బస్సుల్ని ప్రభుత్వమే కొని ఆర్టీసీకి ఇవ్వాలి : టీజీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ నేతల డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో సమ్మె సైరన్ మోగింది. సోమవారం ఆరు కార్మిక సంఘాల జేఏసీ నేతలు యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చారు. 15 రోజుల్లో సమ్మె తేదీ ప్రకటిస్తామని చెప్పారు. సమ్మె నోటీసు ఇచ్చిన అనంతరం జేఏసీ చైర్మన్ ఈ వెంకన్న (ఎంప్లాయీస్ యూనియన్), వైస్ చైర్మన్ ఎమ్ థామస్‌రెడ్డి (టీఎమ్‌యూ), కన్వీనర్ మహ్మద్ మౌలానా (ఎన్ఎమ్‌యూ), కో కన్వీనర్లు కే యాదయ్య (బీకేయూ), ఎస్ సురేష్ (బీడబ్ల్యూయూ), బీ యాదగిరి (కార్మిక పరిషత్) బస్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. యాజమాన్యం, ప్రభుత్వంతో చర్చలకు తామెప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెను నివారించాల్సిన బాధ్యత వారిదేనని స్పష్టంచేశారు. ఆర్టీసీలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలనీ, సంస్థలోకి విద్యుత్ అద్దె బస్సుల ప్రవేశాన్ని అనుమతించబోమని తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ బస్సుల్ని కొనుగోలు చేసి, ఆర్టీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, 2021 జీతభత్యాల సవరణ, కండక్టర్, డ్రైవర్ల ఉద్యోగ భద్రత, ఖాళీల భర్తీ, ఆర్టీసీ పరిరక్షణ సహా 21 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును యాజమాన్యానికి ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం మాదిరే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తే, ఆర్టీసీ కార్మికుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్మికులను సమ్మెకు సన్నద్ధం చేయడం కోసం వచ్చే రెండువారాలు రాష్ట్రవ్యాప్తంగా డిపోలు, గ్యారేజీల్లో పర్యటిస్తామని చెప్పారు. భవిష్యత్ కార్యాచరణకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.



## పెట్టుబడులపై ప్రగల్భాలే

- నిరుడు చెప్పిన రూ. 42వేల కోట్లలో నేటికి ఒక్కటీ రాలేదు
- దావోస్ పెట్టుబడులు ఎప్పుడు వస్తాయో..ఎన్ని ఉద్యోగాలు
- ఇస్తారో సిఎం చెప్పాలి : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దావోస్‌కు పోయి సీఎం రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన పెట్టుబడులపై కాంగ్రెసోళ్లు పెట్టిన హోర్డింగ్స్ చూసి ఏడ్వాలో.. నవ్వాలో అర్థం కావడంలేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. సోమవా రం తెలంగాణ భవన్‌లో విద్యార్థి విభాగం డైరీని ఆయన ఆవిష్కరించిన అనంతరం ఆ యన మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి లక్షా 78వేల కోట్ల పెట్టుబడులు తెచ్చినట్లు బిల్డ ప్స ఇచ్చుడు కాదు, 2024లో కూడా రూ. 42వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని గవర్నర్ ప్రసంగంలో, బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు కానీ నేతిబీరకాయ చందంలాగా అందులో ఇవ్వాల్టికి ఒక్కటి కూడా

మిగతా 8లో..

TIMES OF VARTHA (28-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/28/2025 6:18 AM Page 2



## కార్మికులకు అండగా ఎల్లప్పుడు టిబిజికేఎస్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) ఎల్లప్పుడు కార్మికులకు అండగా ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించడానికి హక్కుల సాధనకు కృషి చేస్తుందని యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తెలిపారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో సోమవారం యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

## రోడ్డు భద్రత నియమాలు పాటించి... సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలి : బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి, వాహనాలు నడిపి, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో పట్టణ ఆటో డ్రైవర్లకు, ప్రైవేట్ పాఠశాలల వ్యాన్ డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారథి మంచిర్యాల బృందం వారు పాల్గొని, తమ పాటలతో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి, వాహనాలు నడిపి, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు దాటేవారు తప్పకుండా ఒక్క అక్షరం ఆగి చూసి, రోడ్డు దాటాలని, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్ప కుండా సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడపాలని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబం మొత్తం పై ప్రభావం చూపుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, సూచించారు. లాంగ్ డ్రైవ్ చేసే డ్రైవర్లు విశ్రాంతి ప్రదేశాలలో వాహనాలు ఆపుకొని, విశ్రాంతి తీసుకుని సమయస్ఫూర్తిగా వాహనాలు నడపాలని సూచించారు. పెద్ద పెద్ద వాహన డ్రైవర్లు వాహనాలను పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే పార్కు చేయాలని తెలిపారు. రాత్రి సమయంలో వాహనాలు పార్కు చేసేటప్పుడు పార్కింగ్ లైట్లు తప్పకుండా వేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రాత్రి సమయాలలో రోడ్లపై వాహనాలు నిలపవద్దని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి, వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ మజీద్, పోలీస్ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, వాహనదారులున్నారు.



## కళ్యాణ లక్ష్మి ,షాదీముబారక్ చెక్కుల పంపిణీ

### పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ , బాన్సువాడ గ్రామీణ, నస్రుల్లాబాద్, మోస్రా మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 181 లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణరాష్ట్రవ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారంశ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ఛైర్మన్ కాసుల బాలరాజు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు.. ాన్సువాడపట్టణంలోని 41మందిలబ్ధిదారులకు రూ.41,04,756/, బాన్సువాడ గ్రామీణ మండలం77మందిలబ్ధిదారులకురూ.77,08,932/-,నసురుల్లబాద్ మండలం 32మంది లబ్ధిదారులకురూ.32,03,712/-,మోస్రామండలం 31మంది లబ్ధిదారులకు రూ.31,03,596, మొత్తం181 లబ్ధిదారులకురూ.1,81,20,996/-రూపాయలు మంజూరైనట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బీర్కూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం శ్యామల శ్రీనివాస్, వర్ని మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేష్ బాబా తో పాటు ఆయా మండలాల తాసిల్దార్లు, బాన్సువాడ పట్టణ, గ్రామీణ, నసుల్లాబాద్, మోస్రా, మండలాల నాయకులు, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## కుంభమేళాకు బయలుదేరిన యాచారం గ్రామస్తులు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని యాచారం గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని కుంభమేళాకు బయలుదేరారు. ఉత్తునూర్ సొసైటీ మాజీ ఛైర్మన్ మంగ్య నాయక్, యాచారం మాజీ సర్పంచ్ లత రమేష్, గ్రామస్తులు తదితరులు బయలుదేరారు.

## సంగమేశ్వర్ కాలనీలో నూతన రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ సంగమేశ్వర్ కాలనీవాసులు బాన్సువాడ సబ్ కలెక్టర్ కి రేషన్ షాప్ గురించి సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బాన్సువాడ సబ్ కలెక్టర్ తో సంగమేశ్వర కాలనీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం.డి యూనుస్ మాట్లాడుతూ సంగమేశ్వర కాలనీ ఏర్పాటై సుమారు 25 సంవత్సరాలు అవుతున్న, 1500 కుటుంబాలు బతుకుతున్న, ఇప్పటివరకు సంగమేశ్వర కాలనీ పేద ప్రజల కోసం రేషన్ షాప్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చుకుంటూ పోతున్నాము, కానీ ఇప్పటివరకు రేషన్ షాపు ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా సంగమేశ్వర కాలనీ పేద ప్రజల మీద దయ తలచి తమరైన రేషన్ షాప్ అతి త్వరలో ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాము అని కోరడం జరిగింది.ఈకార్యక్రమంలో సంగమేశ్వర కాలనీ నివాసులు మతిన్ ,వాసిఫ్, ఇలియాస్, బాసిత్ , మధు, రాజు తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు.. నమోదైన 225 ఫిర్యాదులు

### అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### అధికారులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ కలెక్టరేట్



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 225 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ

### బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగం అమలైన రోజు బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ ఫిలోసఫీ అవార్డు గ్రహీత బంగారు సాయిలు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను విద్యార్థిని విద్యార్థులకు, అంబేద్కర్ సంఘ సభ్యులకు, బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి చేతుల మీదుగా పుస్తకాలను పంపిణీ చేశారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత దేశ రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి, ఆయన గొప్పతనం గురించి, ప్రతి ఒక్కరు తెలుసుకొని ఆయనఆశయసాధనలోమనమందరంముందుకునడవాలని, అన్నీ వర్గాలవారు అంబేద్కర్నిస్మరించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో అంబేద్కర్ ఫిలోసఫీ అవార్డు గ్రహీత అంబేద్కర్ చరిత్ర పుస్తకపంపిణి దాత బంగారు సాయిలు , హాస్టల్ వార్డెన్ గంగా సుధా, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నరసింహులు, నిజామాబాదు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు విజయ్, అంబేద్కర్ సంగం జిల్లా ఉపాధ్యక్షులు గైనిరవి, బాన్స్ వాడ డివిజన్ అంబేద్కర్ సంగం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, బాన్స్ వాడ డివిజన్ మండల అంబేద్కర్ సంగం నాయకులుతాడ్కోల్ రాజు, ఎస్. గంగారాం, పోతురాజు సాయిలు, డాక్టర్ సాయిలు, మన్నె నాగభూషణం, గైని ప్రవీణ్, సంతోష్, టీచర్ మాధరి శివయ్య, శెట్లూరు పెద్ద సాయిలు, బేగరి పాపయ్య, దాదేకర్ సురేష్, నాగునాథ్, నల్లోళ్ల సాయిలు, మన్నె అనిల్, మమ్మాయి లక్ష్మణ్, బీర్కూర్ ఉమ్మడి మండల నాయకులు మామిడి భూమయ్య, బంగారు హరిప్రసాద్, మీర్జాపూర్ శ్రీను, లాలయ్య, భైరపూర్ బాలు, బేగరి సాయిలు, మన్నె సురేష్, అంబేద్కర్ సంగం మహిళ నాయకురాలు విజయ, గోదావరి, తదితరులు, పాల్గొన్నారు.

## 29 నుండి 31 వరకు శ్రీ అల్లమా ప్రభు జాతర ఉత్సవాలు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నా సుర్లబాద్ మండలంలోని బొమ్మందేవ్ పల్లి గ్రామ శివారులో గుట్టపై జనవరి 29 నుండి 31వ తేదీ వరకు మూడు రోజుల పాటు శ్రీ అల్లమా ప్రభు స్వయంభు లింగం జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 29న బుధవారం రాత్రి అగ్నిగుండం, అన్న ప్రసాదం, 30న గురువారం రథోత్సవం, జాతర, 31న శుక్రవారం కుస్తీ పోటీలు, నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా బొమ్మందేవ్ పల్లి దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.

## నూతన పెయింట్స్ దుకాణాన్ని ప్రారంభించిన కాసుల బాలరాజు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెయింట్స్ దుకాణాన్ని సోమవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, నాయకులు కృష్ణారెడ్డి,గోపాల్ రెడ్డి, సాయిలు తదితరులున్నారు.

## ఫిబ్రవరి 23న ఎస్ఆర్ఎన్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని శ్రీరామ్ నారాయణ కేడియా ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ నిర్వహించాలని కళాశాల ఛైర్మన్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం వారు నిర్ణయించారు. ఈ ప్రోగ్రామ్ను వచ్చేనెల ఫిబ్రవరి 23న నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, సకాలంలో హాజరై సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## వివాహిత బలవన్మరణం....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన వన్నెల్ వార్ గంగామణి (38) ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతుండగా, ఇంట్లో గొడవల నేపథ్యంలో మనస్థాపానికి గురై ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. నిజాంబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
28-01-2025
3

# గంగమ్మ తల్లి ఆలయం పునర్నిర్మాణం కోసం విరాళం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మండల కేంద్రంలో యాదవుల కుల ఆరాధ దైవం గంగమ్మ తల్లి ఆలయం అకాల వర్షం కారణం భారీ వరదల ఏల్లేరు వచ్చి గంగమ్మతల్లి ఆలయం కొట్టుకపోవడం జరిగింది. గంగమ్మ తల్లి ఆలయం పునర్నిర్మాణం కొరకు చిన్న గూడూరు గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తున్నారు.సోమవారం గంగమ్మ తల్లి ఆలయానికి పున నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, అనుసారంగా కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ తనవంతు సహాయంగా అక్షరాల 100,116/–రూ,, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి నివాసంలో వారి చేతుల మీదిగా యాదవ సంఘం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఎంతోమంది కోటీశ్వరులు ధనవంతులు ఉన్నారు.. కానీ సామాజిక సేవల కోసం డబ్బులు వెచ్చించాలంటే పిసినారితనంతో ఉంటారని..అందరికీ ఆదర్శంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న గునిగంటి కమలాకర్ మనసున్నమారాజు అని యాదవ సంఘం నాయకులు ప్రశంసించారు. ఇటీవల కాలంలో మండలం లో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలతో అలరిస్తున్న గునిగంటి కమలాకర్ గంగమ్మ ఆలయం నిర్మాణం కోసం100116/– రూపాయలు అందజేయడం విశేషం.ఒక మంచి లక్ష్యంతో యాదవుల కులదైవం గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నా వంతుగా ఆర్థిక సాయం చేశాను. ఈ మంచి పనికి తనవంతు ఆర్థిక సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని నాగేష్,పిల్లి వీరన్న, చిత్తరి సోమన్న, కొమ్ము నర్సయ్య, బొల్లు వెంకన్న,చిత్తారి పాపయ్య, గుడి చైర్మన్ కొమ్ము నర్సయ్య, చిత్తారి వెంకన్న,అధ్యక్షులు కొమ్ము ఉపేందర్, బొల్ల నాగన్న కమిటీ సభ్యులు కొమ్ము రమేష్ మురారి సురేష్ కొమ్ము అనిల్ కొమ్ము కృష్ణ చిత్తారి వీరన్న దోమలు ఎలమంద చిత్తారి వెంకన్న వల్లపు ఎల్లయ్య చిత్తారి లింగయ్య కొమ్ము మల్లయ్య, మురారి రవి బొల్లు మహేష్ కొమ్ము గణేష్ కొమ్ము కొమరయ్య తదితరులున్నారు.

## యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–

పట్టణంలోని రామన్ కాలనీ కీ చెందిన సునర్కార్ మల్లేష్ కు సోమవారం యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ, గత ఏడు నెలల క్రితం ప్రమాదవశాత్తు కమిటీ హాల్ వద్దగల డ్రైనేజ్ గోడకు ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో మల్లేష్ వెన్నుపూసకు గాయం అయ్యింది. మల్లేష్ కు భార్య ఇద్దరు పిల్లలు కాగా ప్రమాదం కారణంగా పేదరికంతో ఇబ్బంది పడుతున్న మల్లేష్ కుటుంబ పరిస్థితి మరింత దీనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో మల్లేష్ వైద్య సహాయ నిమిత్తం 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ప్రదీప్, మహేందర్, రవికిరణ్, శశిధర్, రాజేష్, సురేందర్, చోటు, సూరజ్, అన్వేష్, ఉదయ్, అశ్రాఫ్, సాత్విక్, అజయ్, చింటూ, బన్నీ, అఖిల్, సోహెల్, సంతోష్ లు పాల్గొన్నారు.

## ఆర్టీవో శ్రీనివాసరావుకు ఆత్మీయ సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–



జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్టపై గల వాకర్స్ రీడింగ్ రూం ఆవరణంలో సోమవారం రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా మంచిర్యాల ఆర్డీవో గూడూరు శ్రీనివాసరావుకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసరావును ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాముని చెరువు అభివృద్ధికి, వాకర్స్ ఎదుర్కొనే సమస్యల పరిష్కానికి తనవంతు బాధ్యతగా సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు ఆకుల సత్తయ్య, ఉపాధ్యక్షుడు బూర్ల జ్ఞాని, కార్యదర్శులు పి రామ్ రెడ్డి, పూజారి నర్సయ్య, రవి సాగర్, సలహాదారులు జి సత్యనారాయణ మూర్తి, రాధేశ్యాం, శ్రీనివాస్ రెడ్డి, పోటు సుధాకర్ రెడ్డి, బి రవీందర్, కార్యవర్గ సభ్యులు ఓరం రాధాకృష్ణ, అడిచర్ల రాజేశం, అంకం చంద్రయ్య, బోడ రాజమౌళి, వడ్డే పోశం, సత్యనారాయణ, బి లక్ష్మీనారాయణ గౌడ్, చిప్ప రామస్వామి, గుండ శ్రీధర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రిషన్ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–





పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఎలక్ట్రిషన్లు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, నేడు విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే బేధం లేకుండా అన్ని పనులనూ సులువుగా చేసుకునేందుకు కారణం థామస్ ఆల్వా ఎడిసన్ విశేష కృషి అని తెలిపారు. థామస్ ఆల్వా ఎడిసన్ బల్బుని కనిపెట్టిన జనవరి 27న ఎలక్ట్రిషన్ దినోత్సవంగా పరిగణిస్తూ ఎలక్ట్రిషన్లు అంతా పండుగ లాగా జరుపుకుంటారని తెలిపారు. ఎలక్ట్రిషన్ లందరం ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎలక్ట్రిషన్లు, ప్లంబర్లు పాల్గొన్నారు.

## ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంపొందించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–

జిల్లా నుండి ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి, పంచాయతీ, ఉద్యానవన, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, బ్యాంకింగ్, వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లా ఉత్పత్తుల ఎగుమతి అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ, పరిశ్రమల రంగాలను ప్రోత్సహిస్తూ, ఉత్పత్తుల ఎగుమతి శాతాన్ని పెంపొందించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి చేస్తూనే అధిక మొత్తంలో ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించి, ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేలా కృషి చేయాలన్నారు. ఉత్పత్తుల ఎగుమతిని పెంచే విధంగా అధికారులు కార్యచరణ రూపొందించి, ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని తెలిపారు. మామిడి, వరిధాన్యం ఎగుమతులపై అధిక దృష్టి సారించాలని, ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్–స్టోరేజ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కార్పెంటర్, బోట్ మేకర్, బ్లాక్స్మిత్, పనిముట్ల తయారీ, లాక్ స్మిత్, శిల్పకారులు, స్వర్ణకారులు, కుమ్మరులు, పాదరక్షల తయారీ, మేస్త్రిలు, బుట్టల తయారీ, దర్జీలు, దోభిలు, మంగలి ఇతర వృత్తులకు సంబంధించి ఆర్థిక చేయూత అందించడంతో కులవృత్తుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని, పథకంపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి తగు చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–



ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన పేరోజ బాను తన భర్త సౌదీ అరేబియా దేశానికి ఉపాధి కొరకు వెళ్లి ఇటీవల ఇంటికి వచ్చాడని, వచ్చిన నెల రోజులకే క్యాన్సర్ కారణంగా మృతి చెందారని, ప్రభుత్వ జిఓ 216 ప్రకారం పరిహారం అందించి, తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన రామగిరి నాగమణి గత కొన్ని సంవత్సరాలుగా తాము కిరాయి ఇంట్లో నివసిస్తున్నామని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన నాగరాజు నాగమణి, భీమారం మండల కేంద్రానికి చెందిన మాటేటి మల్లిక లు తమ తండ్రికి సంబంధించిన భూమిని తమకు తెలియకుండా పట్టా చేసుకున్నారని, వీటిని రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండల కేంద్రానికి చెందిన తోకల హనుమంతు తనకు రాజారాం గ్రామ శివారులో ఉన్న భూమిని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకొనగా, కోర్టు ద్వారా తాను తిరిగి పొందానని, ఈ భూమిని రెవెన్యూ రికార్డులలో తన పేరిట నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం గ్రామానికి చెందిన బి హేమలత తాను ప్రభుత్వ జిఓ 59 ప్రకారం ఇంటితో సహా భూమిని పొందానని, తనకు సంబంధిత పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన మహమ్మద్ అహ్మద్ తనకు గ్రామ శివారులో గల భూమికి సంబంధించి కొలతలు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రెవెన్యూ శాఖకు సంబంధించిన డైరీ–2025ను అధికారులు, చెన్నూరు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ డి చంద్రకళ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే కాసీపేట లింగయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–



లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 3న చెన్నూరు లో జరిగే మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య తెలిపారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డబ్బులు వేయి గొంతుకలు కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 3న చెన్నూరు లో జరిగే మందకృష్ణ మాదిగ సభలో చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మాదిగ, మాదిగలను అభిమానించే అగ్రవర్ణాలు పెద్ద ఎత్తున తరలివచ్చి, సభను విజయవంతం చేయాలని కోరారు. వర్గీకరణను వ్యతిరేకిస్తున్న స్థానిక ఎమ్మెల్యేకు మాదిగ సోదరుల ఐక్యత బలం చూపెట్టవలసిన సమయం ఆసన్నమైనదని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేస్తానని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పినందున ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు వెయ్యి గొంతుకుల కార్యక్రమంతో ప్రభుత్వం కళ్ళు తెరిచేలా, ఎంతో న్యాయబద్ధమైన వర్గీకరణను వ్యతిరేకిస్తున్న శక్తులకు చెంపపెట్టులా ఈ కార్యక్రమం గుణపాఠం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంతెన పోశం జీడి సారంగం, రేగుంట చంద్రశేఖర్, శనిగారపు కుమార్, కంబాల రాజనర్సు, దాసరి రాజనర్సు, ఏనుగురాళ్ల వెంకన్న, మంతెన సుమన్,వేల్పుల కిరణ్, ముల్కల రాజేంద్రప్రసాద్,బచ్చలి భీమయ్య, గొల్లపల్లి భీమయ్య సప్పిడి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ నేషనల్ సాఫ్ట్ బాల్ పోటీలకు జడ్పీహెచ్‌ఎస్ తొర్లికొండ విద్యార్థి శ్రావ్య

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్




స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు తొర్లికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి జక్కం శ్రావ్య ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. గంగ మోహన్ తెలిపారు. ఇటీవల మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్–19 పోటీలలో జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించడంలో కీలకపాత్ర పోషించిన శ్రావ్య ఈనెల 24 నుంచి 28 వరకు మహారాష్ట్రలోని శంభాజీ నగర్ లో గల స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియంలో జరుగుతున్న 68వ జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్–19 పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని శ్రావ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



నిజామాబాద్ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పాలక వర్గం పదవీ కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు కలెక్టర్ కు పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు.

## పెండింగు వేతనాలను వెంటనే విడుదల చేయాలి

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ సిబ్బందికి పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించాలని, కేజీబీవీ సిబ్బందికి ఇస్తున్న పద్ధతిలోనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో ఉన్న మోడల్ స్కూల్ హాస్టళ్ళల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్లకు గత 5 నెలలుగా వేతనాలు రావడం లేదన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా విద్యాశాఖలో బడ్జెట్ ఉన్నా, వీరికి వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే వీరికి అతి తక్కువ వేతనాలు ఉన్నాయనీ, అవి కూడా నెలల తరబడి రాకపోవడంతో వారి కుటుంబాల పోషణ భారంగా మారిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ హాస్టల్స్ ను కేజీబీవీ హాస్టల్స్ గానే పరిగణిస్తున్నారన్నారు. కానీ వీరికి కేజీబీవీ తరహాలో వేతనాలు రావడం లేదన్నారు. ఇప్పటికైనా కేజీబీవీ సిబ్బందికి ఇస్తున్న పద్ధతిలోనే మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు పేరోల్ కేటాయించి, వేతనాలు ఇవ్వాలన్నారు. వారు ఇతర సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. నరేందర్, జిల్లా అధ్యక్షులు ఎం. ముత్తెన్న, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డి. ప్రశాంతి, నాయకులు రజియాబేగం, హారిక, స్వర్ణలత, సత్యశీల, మమత, వాణి, మానస, చిట్టి, సుచేంద్ర, గంగాదేవి, వెంకన్న, రాజేశ్వర్, రమేష్, కిషన్, మురళి పాల్గొన్నారు.

TIMES OF VARTHA (28-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/28/2025 6:18 AM Page 4



# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలి

- జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ ఆదేశం
- పాల్గొన్న ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ
- డీ.అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గంజాయి, క్లోరోఫామ్, అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతూ, నిరంతరం నిఘాను కొనసాగించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ హాజరై, జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పోలీస్, ఎక్సయిజ్, ఔషధ నియంత్రణ మండలి అధికారులకు కలెక్టర్, ఎమ్మెల్యేలు సూచనలు చేశారు. నిజామాబాద్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి నిజామాబాద్ మీదుగా గంజాయిని అడపాదడపా మహారాష్ట్రకు స్మగ్లింగ్ చేస్తున్నందున గట్టి నిఘా ఉంచాలన్నారు. ముఖ్యంగా రోడ్డు, రైలు మార్గాల ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ, రైల్వే అధికారులతో సమన్వయము పెంపొందించుకుని నిరోధక చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి విక్రేతలను, దానిని వినియోగించే వారిని గుర్తించి కఠిన శిక్ష పడేలా కోర్టులకు సమగ్ర ఆధారాలు సమర్పించాలన్నారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలను వెలికితీయాలని, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరిస్తూ విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు వీటికి అలవాటుపడకుండా ఉండేందుకు వీలుగా కళాశాలల్లో క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటుపడిన వారిని ఆ వ్యసనం మానుకునేలా జిల్లా కేంద్రంలో డీ-అడిక్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ మేరకు కలెక్టర్ తన ఛాంబర్లో డి.అడిక్షన్ సెంటర్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో పాటు, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశాల్ తో ప్రత్యేకంగా చర్చించారు. ఈ కేంద్రం ఏర్పాటు దిశగా తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎక్సయిజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి, ఎక్సయిజ్ ఎన్ఫోర్స్ మెంట్ సహాయ సూపరింటెండెంట్ డీసీబీ. నాయక్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, పోలీస్, ఎక్సయిజ్, రవాణా, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దాంపత్య జీవనానికి శివపార్వతులె ఆదర్శం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

**శివపార్వతుల కల్యాణానికి దంపతులతో కలిసి హాజరు**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ప్రతి ఒక్కరి దాంపత్య జీవితానికి శివపార్వతులను ఆదర్శంగా తీసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. ఇందూర్ భక్త బృందం కమిటీ ఆధ్వర్యంలో వినాయక నగర్ బస్వ గార్డెన్లో గత ఏడు రోజులుగా బ్రహ్మ శ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ చే శ్రీ శివ పురాణ ప్రవచనము నిర్వహించారు. ఇందులో భాగంగా చివరి రోజు నిర్వహించిన శివపార్వాతుల కళ్యాణనికి వేల సంఖ్యలో హాజరైన భక్తుల నడుమ అంగరంగ వైభోవంగా కల్యాణమహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై ప్రత్యేక పూజ, కళ్యాణం, హారతి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు హిందూ ధర్మంలో జరిగే పెళ్ళి, కన్యధానం, దాంపత్యం గొప్పతనం వల్లే ప్రచాత్య దేశాలకు మన సంస్కృతి, సంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు. ఆదర్శ దంపతులైన శివపార్వతులు దాంపత్యం జీవనం సాగించే అందరికి ఆదర్శం అన్నారు. మహాశివుడు పార్వతి దేవిని గౌరవించి అర్థ శరీరభాగాన్ని ఇచ్చి అర్ధనారీశ్వరుడిగా మారి సమస్త మానవాళికి స్త్రీగా భార్యను ఎలా గౌరవించలో గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు. సనాతన ధర్మ రక్షణకు కంకణ బద్దులై హిందూ జాతిని జాగృతం చేయడంలో ఇందూర్ భక్త బృందం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. అనంతరం భక్తులకు నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆగమయ్య గురుస్వామి, చెన్న గంగరత్నం, పార్శి రాజు, ఎంసాని రవి, లఖిశెట్టి శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అండర్ -14 సాఫ్ట్ బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్బాల్ ఛాంపియన్ పోటీలకు తొర్లికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగ మోహన్ తెలిపారు. ఇటీవల ఆర్మూర్, సుద్దపల్లి లలో జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరిగిన సాఫ్ట్ బాల్ అండర్ -14 నిజామాబాద్ ఉమ్మడి జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు బాలుర విభాగంలో కొమిరె కిషోర్, పెండ్యాల నవనీత్, బాలికల విభాగంలో చిక్కాల శ్రీ వర్షిని, గేడం వనజ, గంజి వరలక్ష్మి పాల్గొని అద్భుత ప్రతిభను కనపరిచారు. దీంతో ఈనెల 29 నుంచి 31 వరకు ఒలంపియాడ్ స్కూల్ తూఫ్రాన్, మెదక్ జిల్లాలో జరిగే 68వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అండర్ -14 పోటీలలో పాల్గొంటారని గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్, ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, డాక్టర్ నరసింహారావు, సునీత, కృష్ణ, మాలతి, పల్లె గంగాధర్, గౌతమి, ఓ. ఎస్. శేఖర్ అభినందించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడానికి కృషిచేసి రాష్ట్ర జట్టులో స్థానం సాధించి జాతీయ పోటీలలోను సత్తా చాటాలని ఆకాంక్షించారు.

## సారంగపూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**వివేకానంద యూత్ ఆధ్వర్యంలో రూ.10వేల విరాళం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ రూరల్ మండలంలోని సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. లలిత మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగ ఫలం స్వాతంత్ర్యం అని, ఆ స్వాతంత్రాన్ని కాపాడుకోవడానికి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడని, రాజ్యాంగం బోధించిన విధంగా హక్కుల కోసం పోరాడుతూ బాధ్యతలు నిర్వహించాలని ఆమె కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని చాటుతూ అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడలు, సాంస్కృతిక పోటీల విజేతలకు అతిథులు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్, వెంకటేశ్, నగేశ్, రవి, సాదుల నరసయ్య, మహిపాల్, ఉపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ, రాధాకృష్ణ, గోపాల్, ఘనపురం దేవేందర్, మహమ్మద్ జావిద్, డాక్టర్ ఎస్. గంగాధర్, శ్రీలత, అనిత, స్వరూప, లలిత, సుజాత, రంగు కృష్ణంరాజు, సిహెచ్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలో క్రీడాభివృద్ధికి వివేకానంద యూత్ సభ్యులు రూ. 10వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి నెట్ బాల్ క్రీడలకు ఎంపికైన పదవ తరగతి విద్యార్థిని రక్షిత, ఇటీవల తెలుగు సాహిత్యంలో డాక్టరేట్ సాధించిన ఎస్. గంగాధర్ లను ఘనంగా సన్మానించారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గాల ఐక్యత సభను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




28న ఖమ్మంలో జరిగే రెండు పి.డి.ఎస్.యూ రాష్ట్ర కార్యవర్గ ఐక్యత సభను జయప్రదం చేయాలని తెలంగాణ యూనివర్సిటీ పి.డి.ఎస్. యూ నాయకుడు అక్షయ్ విద్యార్థి లోకాన్ని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు ఐక్యత కరపత్రాలను తే.యు పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఉస్మానియా యూనివర్సిటీలో పురుడోసుకొని నేడు దేశవ్యాప్తంగా పీడిత విద్యార్థుల పక్షాన పోరాడుతుందన్నారు. 50 సంవత్సరాల సుదీర్ఘ పోరాట వారసత్వం పి డి ఎస్ యు సొంతం, రాజ్యం, పాలక ప్రభుత్వాలు ఎంతటి నిర్బంధం ప్రయోగించినా ఎప్పటికప్పుడు వాటికి సవాలు విసురుతు తన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉందన్నారు. దేశ విప్లవ విద్యార్థి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచింది, జార్జిరెడ్డి త్యాగం, జంపాల చంద్రశేఖర ప్రసాద్ అమరత్వం అమరవీరుల అంకితభావం అశేషమైన పీడిత విద్యార్థి లోకాన్ని నేటికీ కదిలిస్తూనే ఉందన్నారు. వీరి ఆశయ సాధనలో నిన్నటి వరకు విడివిడిగా కొనసాగిన రెండు సంస్థలు నేడు ఐక్యమవ్వడాన్ని అనేకమంది ప్రగతిశీల విద్యార్థి అభిమానులు, విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థులు హర్షిస్తున్నారన్నారు. ఈ కలయిక పటిష్టమైన విప్లవ విద్యార్థి ఉద్యమానికి తోడ్పాటునందిస్తుందని ప్రకటిస్తున్నామని తెలిపారు. పి డి ఎస్ యు తెలుగు నేల పైన అనేక ప్రతికూలమైన పరిస్థితులను ఎదుర్కొంటూ ధైర్యంగా నిలబడుతూ ఢిల్లీ, పశ్చిమబెంగాల్, ఒడిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, అస్సాం తదితర రాష్ట్రాలకు విస్తరించి తన కార్యచరణను మొదలుపెట్టిందన్నారు. దేశ విప్లవ విద్యార్థి ఉద్యమంలో ఇదొక చారిత్రాత్మకమైన పరిణామం అన్నారు. ప్రగతిశీల విద్యార్థుల ఐక్యత నేడు అనివార్యంగా ముందుకోస్తుందని, ఈ చారిత్రక సందర్భంలో రెండు విప్లవ విద్యార్థి స్రవంతులు ఐక్యమవుతున్నాయని, దీని వరకే పరిమితం కాకుండా దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాలతో భవిష్యత్తులో ఐక్యమవ్వడానికి ప్రయత్నిస్తుందని, దీని ద్వారా మరింత బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తుందని, సమరశీల పోరాటాలను చేస్తుందన్నారు. ఈ ఐక్యతను విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు అన్ని వర్గాల ప్రజలు సాదరంగా ఆహ్వానించి జనవరి 28 ఖమ్మంలో జరిగే ఐక్యత సభను జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తే.యూ పి.డి.ఎస్.యూ నాయకులు దేవిక, బిందు, నిఖిల్, రాజేందర్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు విజయ రావు దంపతులు

**విద్యార్థి నవ్య ఉన్నత చదువులకు ఆర్థిక బాధ్యతలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






విద్యా దానం మహాదానం అని విన్నామే తప్ప అలాంటి సందర్భాలు స్వల్పంగా చోటు చేసుకుంటాయి. పేద విద్యార్థినికి ఉన్నత చదువులు చదివించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు, పద్మ దంపతులు బాధ్యతలను తీసుకున్నారు. అన్ని దానముల కన్నా విద్యాదానం మిన్న అనే నానుడిని నిజం చేస్తూ ఆ పేద విద్యార్థినికి విద్యనందించే విషయంలో దాతృత్వాన్ని చాటుకున్నారు. నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లిలో గల మానవతా సదన్ లో చదువుతున్న నవ్య అనే విద్యార్థిని ఈనెల 26 తన పుట్టినరోజును పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు స్థానిక డిచ్పల్లిలో గల మానవతా సదన్ లో విద్యార్థులతో కలిసి వేడుకలను నిర్వహించుకొని వారితో మధ్యాహ్నం భోజన విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మానవతా సదన్ ప్రతినిధులు సుధాకర్, కేర్ టేకర్ రమేష్ సంభాషణ అనంతరం కుమారి నవ్య ప్రస్తుతం నిర్మల్ లోని ప్రముఖ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ విద్యనభ్యసిస్తుందని తెలుసుకొన్న బిరెల్లి విజయ రావు - పద్మ దంపతులు తన ఉన్నత చదువుల ఆర్థిక బాధ్యతలను తీసుకున్నట్లు ప్రకటించారు. అనంతరం విద్యార్థులచే సమ పంక్తి భోజనంలో వారికి వడ్డించి వారితో కలిసి భోజనం విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సభ్యులు బాబురావు, నర్సింగ్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ మంత్రిని వెంటనే నియమించాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కార్మిక శాఖ మంత్రిని నియమించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తూ ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. ముత్తెన్న, ఎం. సుధాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అవుతున్నా, ఇప్పటికీ కార్మిక మంత్రిని నియమించలేదన్నారు. కార్మిక శాఖను ముఖ్యమంత్రి వద్దే ఉంచుకోవడంతో కార్మికుల సమ్మస్యలు, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కార్మిక సంఘాల నాయకులు ముఖ్యమంత్రిని కలవడానికి ప్రోటోకాల్ సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. తద్వారా అనేక సమస్యలు పెండింగులో ఉంటున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తమ రోజువారి బిజీ షెడ్యూల్ వల్ల కార్మిక శాఖపై కూడా దృష్టి పెట్టలేకపోతున్నారన్నారు. ఇందువల్ల ప్రభుత్వానికి కూడా అప్రతిష్ట వస్తున్నదన్నారు. కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే కార్మిక శాఖ మంత్రిని నియమించాలని, కార్మిక శాఖ సమీక్ష సమావేశం నిర్వహించి, పెండింగులో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీయుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. నరేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. రమేష్, జిల్లా నాయకులు కిషన్, మురళి, విటల్, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు జడ్.పి.హెచ్.ఎస్‌కు క్రీడా సామాగ్రి అందజేసిన దిలీప్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆలూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కీన్ దిలీప్ అనే కబడ్డీ క్రీడాకారుడు సుమారు రూ. 12 వేల రూపాయల క్రీడా సామాగ్రిని పాఠశాలకు అందించారు. ఈ సామాగ్రిలో భాగంగా 10 వాలీబాల్స్, 4 హ్యాండ్ బాల్స్,1 బ్యాడ్మింటన్ నెట్, ఒక క్రికెట్ నెట్ స్పాన్సర్ చేశారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా ఈ క్రీడ సామాగ్రి అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, స్థానిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఘట్టడి రాజేష్ గ్రామ అభివృద్ధి కమిటీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తరపున దిలీప్ కు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలకు సహకారం అందిస్తున్న దిలీప్ ను కృతజ్ఞత పూర్వకంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మీ సహాయ సహకారాలు పాఠశాలకు ఇలానే కొనసాగాలని, భవిష్యత్తులో క్రీడల్లో ఆలూరు పాఠశాలను ముందుకు తీసుకెళ్తామని, దీనికి ప్రయత్నం చేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ బార్ల ముత్యం, విడిసి సభ్యులు, ఆలూరు మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మల్లేష్, పాఠశాల శ్రేయోభిలాషులు ముత్యం, కృష్ణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 28-01-2025


# హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

**రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు హామీలనుంటిని నెరవేర్చడంలో చిత్తశుద్ధితో ఉందని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి బాల్కొండ మండలం జలాల్పూర్ గ్రామంలో లబ్ధిదారులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఉన్న పాలకులు ప్రజలకు రేషన్ కార్డులు, డబుల్ బెడ్రూంలు ఇస్తామని ఇవ్వలేకపోవడం ద్వారా ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఊరిలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, భూమి లేని వారికి ఇందిరమ్మ ప్లాట్లు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి సహాయం అందించడం జరిగిందని, కానీ గడిచిన టిఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని మానాల మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం అందించడం జరిగిందని, అదేవిధంగా 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని, గ్రామాలలో అక్కడక్కడ కొంతమందికి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ రావడంలేదని, అలా రానివారు ఈ కేవైసీ చేయించుకోవాలని, గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరికైతే 500 రూపాయలకు సిలిండర్ రావడం లేదు వారి వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేయించే బాధ్యత మనందరి పైన ఉందని సూచించారు. అదేవిధంగా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా పెండింగ్లో పెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను రేవంత్ రెడ్డి మంజూరు చేయడం జరుగుతుందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం, రెండు లక్షల లోపు ఉన్నవారికి రైతు రుణమాఫీ జరిగిందని, ఎవరికన్నా రుణమాఫీ కాకుంటే కేవలం సాంకేతిక లోపాల వల్లే జరిగిందని దానిని కూడా పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు పాలకులను నిజాయితీగా ఎన్నుకున్నప్పుడే డబ్బులకు లొంగి ఓట్లు వేయనప్పుడే నిజమైన వ్యక్తిని చూసి ఓట్లు వేసినప్పుడే అభివృద్ధి జరుగుతుందని, డబ్బులు పంచే నాయకుడు మళ్ళీ డబ్బులు తిరిగి సంపాదించే ఆలోచన ఉంటుంది కానీ ప్రజలకు అభివృద్ధి అందించి ఆలోచన ఉండదు కాబట్టి రాబోయే సర్పంచ్ ఎన్నికలలో గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తిని చూసి ఎన్నుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగేంద్ర, జిల్లా అధ్యక్షుడు వేణు రాజు, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కిషన్ గౌడ్, ఇమ్రాన్, మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ చిట్యాల శ్రీనివాస్, బాల్కొండ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జావిద్, బాల్కొండ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గంగమల్లు, ప్రవీణ్ గౌడ్, సంజీవరెడ్డి, దేవేందర్, రంజిత్, యూనిస్, అన్వర్, రియాజ్, వాబ్, మదర్, గంగాధర్, నగేష్, బద్రి, సొంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్‌లపై కఠిన చర్యలు

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజశ్రీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్య విభాగం



చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తప్పవని నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజశ్రీ హెచ్చరించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భస్తపూర్వ గర్భస్థ పిండా లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశము డిఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజశ్రీ అధ్యక్షతన డిఎంహెచ్ఓ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిని మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా ఏ స్కానింగ్ కేంద్రంలో అయినా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగా అని తెలియజేస్తే పిసిపిఎన్డిటి చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ఎంపి, పిఎంపీలు రిఫర్ చేసిన ప్రిస్క్రిప్షన్స్ ని ఏ స్కానింగ్ సెంటర్ వైద్యులు కూడా సమ్మతించి స్కానింగ్ చేయరాదని, ఆర్.ఎం.పి పిఎంపీలు వారి నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ప్రథమ చికిత్స కేంద్రాలుగా కొనసాగించాలన్నారు. మెడికల్ షాపుల్లో అబార్షన్ కొరకు వాడే ఔషధాలను క్వాలిఫైడ్ డాక్టర్ రిఫరల్ స్లిప్పు లేనిదే అమ్మరాదని తెలియజేశారు. జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, లేని పక్షంలో వారికి రిజిస్ట్రేషన్ కానీ, రినెవల్స్ కానీ చేయడం జరగదు అన్నారు. అదేవిధంగా జిల్లాలో విస్తృతంగా అవగాహన సదస్సులను పిసిపి ఎన్డిటి చట్టంపై, భ్రూన హత్యలపై, ఆడపిల్ల ప్రాధాన్యతపై, బేటి బచావో బేటి పడాఓ పై, పాఠశాలల్లో, కళాశాలల్లో, గ్రామ మండల స్థాయి సమాఖ్య సమావేశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే అమ్మ ఒడి కార్యక్రమాల్లో, నెలవారి సమావేశాల్లో, ఆశాలు గృహ సందర్శనలో, ఐకెపి, మెప్మా, డిఆర్డిఏ నెలవారి సమావేశాలలో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో మొత్తం ఆరు టీం ల ద్వారా జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నూతనంగా స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం ఒక దరఖాస్తు, స్కానింగ్ సెంటర్ రెన్యువల్ కోసం ఏడు దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో రేడియాలజిస్ట్ డాక్టర్ దీప్తి, పిల్లల వైద్యులు డాక్టర్ హరిప్రియ, గైనకాలజిస్ట్ డాక్టర్ కీర్తి ప్రియ, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ అంజన, డాక్టర్ సమత, డాక్టర్ రాకేష్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుప్రియ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాధా, మహిళఎన్జీవో పద్మాసింగ్, ఆరోగ్య చైతన్య వేదిక నుంచి ఘన్పూర్ వెంకటేశ్వర్లు, మెప్మా నుంచి మాధురి, మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి సౌమ్య, డెమో నాగలక్ష్మి , డిహెచ్ఈ జి. వేణుగోపాల్, దేవేందర్ హాజరయ్యారు.

# సిరిపురం విద్యార్థులకు అంతర్జాతీయ బహుమతుల అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



సంక్రాంతి పండుగ సందర్భంగా కెనడా దేశం నుంచి వెలువడే అంతర్జాతీయ మాసపత్రిక గడుగ్గాయి నిర్వహించిన కవితల పోటీలో విజేతలుగా నిలిచిన సిరిపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం పత్రిక వారు పంపించిన సర్టిఫికెట్లను, నగదు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వివిధ దేశాల లోని తెలుగు విద్యార్థులు పోటీపడిన ఈ కవితల పోటీలలో సిర్పూర్ పాఠశాల విద్యార్థులకు ప్రథమ, ప్రోత్సాహక బహుమతులు సాధించడం సంతోషమని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాలలో జరిగిన గణతంత్ర వేడుకలలో విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానాన్ని అందించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ పోటీలకు చక్కని శిక్షణ ఇచ్చిన తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్లను అభినందించారు. ఈ పోటీలలో పదవ తరగతి విద్యార్థులు జే.రచన రెండు ప్రథమ బహుమతులను, టి. అక్షయ ప్రథమ బహుమతిని, ప్రోత్సాహక బహుమతిని సాధించింది. ప్రోత్సాహక బహుమతులను 9వ తరగతి విద్యార్థులు ఎం.మాధురి, ఎమ్. మేఘన అందుకున్నారు. వీరితోపాటు ఏడవ తరగతి విద్యార్థులు ఎన్. చేత్ర, డి. సుశాంత్ ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ఈ విద్యార్థులకు బహుమతుల కింద సర్టిఫికెట్లు, నగదును కెనడా నుంచి నిర్వాహకులు పంపించారని తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల తెలియజేశారు. విద్యార్థుల ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, వందన, గాయత్రి, అక్బర్ బాషా, డాక్టర్ హజారే శ్రీనివాస్, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ధనపాల్

**అప్లై చేసుకున్న 3 నెలలోపు చెక్కుల విడుదల**

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతు హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




అర్హులైన లబ్ధిదారులకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 103మంది లబ్ధిదారులకు రూ. 29,64,524ల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఎక్కువ మొత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అర్బన్ నియోజకవర్గనికి రావడం జరిగిందని అన్నారు. ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని, లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. ఈ విషయంలో రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సీఎంఆర్ఎఫ్ అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేలే డిమాండ్ చేస్తానని తెలియజేసారు. అయితే గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గసినా చెక్కులు రాలేదని, ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుపై మొగ్గు చూపాలి..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని రైతు వేదికలో సోమవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కూరగాయలు పండించే రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూరగాయలు పండించే రైతులకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీల గురించి వివరించారు . రైతులు తమకున్న పొలంలో కొంత పొలాన్ని కూరగాయలు పండించేందుకు ఉపయోగించాలని అన్నారు . రైతులు కూరగాయలు పండిస్తే డ్రిప్ స్ప్రిక్ లర్లను సబ్సిడీలో అందిస్తామన్నారు .రైతులు కూరగాయల సాగు పై మొగ్గు చూపాలన్నారు. కూరగాయల సాగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజిరెడ్డి, బోధన్ ఎసిపి శ్రీనివాస్,బోధన్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంకు సంధ్యా దామోదర్, నాయకులు నాగేశ్వరరావు, నాగేష్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా భారతీయ జనతా పార్టీ గెలిపే లక్ష్యంగా సోమవారం బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ కార్యాలయంలో బిజెపి బోధన్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి,వడ్డీ మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ 80శాతం స్థానాలను కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. అధికారమిస్తే ప్రజల బతుకులు మారుస్తామని ఎన్నికల ముందు ఆరు అబద్ధాలు ఆడిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 66 మోసాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను, మహిళలను, నిరుద్యోగులను, యువతను, విద్యార్థులను మోసాగిస్తుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని సూచించారు. సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ శాఖ కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, శక్తి కేంద్రాల ఇంఛార్జిలు, బూత్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయించాలి

**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ అభ్యర్థించిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల బృందం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు విడుదల కాకపోవడంతో కాలేజీల నిర్వహణ కష్టంగా మారిందని కాలేజీల యాజమాన్యాలు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకొని వచ్చారు. వేల మంది విద్యార్థులు ఉచితంగా చదువుకుంటున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో అటు విద్యార్థులు ఇటు కళాశాలల సిబ్బంది చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత సంవత్సర కాలం నుంచి సిబ్బంది జీతభత్యాలు కూడ చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. భవనాల అద్దెలు కూడ చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వ దృష్టికి తమ సమస్యలను తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల నుంచి యాజమాన్యాలు పాల్గొన్నారు. వారిలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి సంజీవ్, సూర్యప్రకాష్, శంకర్, నరాల సుధాకర్, బాలాజి, గురువెందర్, దత్తు శ్రీనివాస్, అరుణ్, రమణ, సుజన్, భూమయ్య, యూనుస్, సాజన్, నవీన్, గిరి, రాజేందర్, గంగారెడ్డి, చందన్, సత్యం, రవి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బీగాల అక్రమాస్తులపై విచారణ చేపట్టాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అదే ప్రవీణ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్త అక్రమ ఆస్తులపై ఎన్నికల కమిషన్ విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదె ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కేసిఆర్ స్వరాష్ట్రాన్ని సాధించుకున్న నాటి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూముల విలువలు లక్షల్లో పెరిగాయని పదేపదే చెప్పినప్పటికీ అదే పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే కొనుగోలు చేసిన భూమి 2019లో మాక్లూర్ మండల కేంద్రంలో సర్వే నంబర్ 995/ఇ లో 20 గుంటల భూమి 75 వేల 300 రూపాయలు కొనుగోలు చేసినట్లు ఎన్నికల కమిషన్కు నివేదిక సమర్పించాడని, తిరిగి అదే ఆస్తి 2023లో 25 లక్షలకు చూపించాడని అన్నారు. అదేవిధంగా 2021లో అదే మండల కేంద్రంలో సర్వే నంబర్ 1068/ఆ, 1068, 1058/అ 2 లో మొత్తం తొమ్మిది ఎకరాలు కేవలం రూ.4,3,598 లకు కొనుగోలు చేసినట్లు చూపించాడని, మళ్లీ 2023లో అదే భూమి కోటి 23 లక్షల ధర అని చూపించారని వివరించారు. దీన్నిబట్టి అర్బన్ ఎమ్మెల్యే ఎంత దోచుకున్నారో ఎంత దాచుకున్నారో ప్రజలకు ఎన్నికల సంఘం మీడియా ద్వారా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# దేశభక్తి గీతాల పోటీలలో విజయ్ విద్యార్థుల ప్రతిభ..

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

అఖిల భారత సాంస్కృతిక సంస్థ సంస్కార భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన దేశభక్తి గీతాల పోటీలలో విజయ్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. లలిత కళల ద్వారా సంస్కార వ్యాప్తికి అంకితమైన ఈ సంస్థ ఆధ్వర్యంలో భారతమాత పూజ దినోత్సవం సందర్భంగా ఇటీవల నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజ రాజేంద్ర చౌరస్తాలో గల మున్నూరు కల్యాణ మండపంలో ఈ పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొనగా విజయ్ హై స్కూల్ విద్యార్థులు ఏ. నాగ దీక్ష జూనియర్ విభాగం లో ప్రథమ స్థానం, జి. క్రిష సబ్ జూనియర్ విభాగంలో ద్వితీయ స్థానాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ వి. ప్రభాదేవి విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
28-01-2025


# ఎవరిపై కూడా కాంగ్రెస్ నాయకులు దాడి చేయలేదు

- ఉద్దేశపూర్వకంగానే అక్కడ ఘర్షణ వాతావరణం సృష్టించారు
- తోపులాటలో రవి కింద పడటంతో గాయాలయ్యాయి
- దానిని కూడా మా పార్టీ తరపున చింతిస్తున్నాము

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి ఘర్షణ చెలరేగలేదని. ఉద్దేశపూర్వకంగా అక్కడ కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. బెండాలపాడు లో జరిగిన ఘర్షణకు సంబంధించి సోమవారం చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమం బెండలుపాడు గ్రామంలో కన్నుల పండుగగా జరిగిందని. వచ్చిన గ్రామ ప్రజలు కూడా ఎమ్మెల్యేను పూల వర్షంతో స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమం ఇంత గొప్పగా విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు సాయంత్రం నాలుగు గంటల సమయంలో పంచాయితీ కార్యాలయం వద్దకు వచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని.అది గమనించిన కాంగ్రెస్ నాయకులు పంచాయతీ ఆఫీస్ కు చేరుకొని ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు ఎందుకు చేస్తున్నారని. బిఆర్ఎస్ నాయకులను నిలదీశారు. దీంతో ఇరువు వర్గాల మధ్య తోపులాట జరిగిందని. ఈ తోపులాటలో రవి కిందపడి తలకు గాయం కావడం జరిగిందన్నారు. దానిని మేము కూడా పార్టీ పరంగా తీవ్రంగా చింతిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు సజావుగా కొనసాగుతున్న సమయంలో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని. అందులో భాగంగానే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఖండించారు. ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారం గోవిందరావు, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, ఫజల్ బక్షి, బొర్రా సురేష్, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, ఎస్డి రసూల్, సారెపల్లి శేఖర్, గాదె శివప్రసాద్, మహేష్, చాపలమడుగు రాములు, రెడ్డి పోగు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల పాకెట్ కాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల పాకెట్ క్యాలెండరు ను మధ్యాహ్న భోజన సమయంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దాబాబు సోమవారం నాడు ముష్టికుంట ఉన్నత పాఠశాలల్లో ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ మాట్లాడుతూ ఈ పాకెట్ క్యాలెండర్లో విద్యారంగానికి సంబంధించిన విషయాలు ఉపాధ్యాయులకు సంబంధించిన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, జీతభత్యాలకు సంబంధించి వివరాలు ఉంటాయని ఉపాధ్యాయులు పాకెట్ కాలెండర్ను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు మరియు సర్వీస్ లో వచ్చే జీతభత్యాలకు సంబంధించిన సమాచారాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు కమలాకర్, నవీద్ పాషా, సుజాత, సత్యవతి, సుభాని, సరస్వతి ,ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు

## గ్రౌండ్స్ మెన్ సందీప్‌కు కలెక్టర్ ప్రశంసలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన గ్రౌండ్ మెన్స్ గుర్తింపు లభించింది. గ్రౌండ్స్ మెన్ గా పనిచేస్తున్న సందీప్ గౌడ్ కు ఈ 76 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవాల్లో ఉత్తమ గ్రౌండ్స్ మెన్ గా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి సునీత కుంచాల, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది

- బిఆర్ఎస్ నాయకుల పై దాడులు చేస్తుంటే చూస్తూ ఊరుకోం..
- దాడిలో గాయపడ్డ బిఆర్ఎస్ నేతలను ఫోన్ చేసి పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



బిఆర్ఎస్ నాయకుల పై, కార్యకర్తలపై, దాడులకు పూనుకుంటే ఎట్టి పరిస్థితుల్లో కూడా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు, తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బిఆర్ఎస్ నేతలపై జరిగిన దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు.. సోమవారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మేడ మోహన్ రావు, కోడెం రవి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కల్వకుంట్ల కవిత ఫోను ద్వారా తెలుసుకున్నారు. అనంతరం దాడిలో గాయపడ్డ జిల్లా నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మేడా మోహన్ రావుకు ఫోన్ చేసి ఇద్దరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దాడిగల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ధైర్యాన్ని కలిగిస్తూ పార్టీ పరంగా ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. అవసరమైతే పార్టీ తరఫున లీగల్ సెల్ ని అక్కడికి పంపించి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామన్నారు. ఏ అవసరం ఉన్న నేరుగా తనను సంప్రదించాలని ఆమె వారికి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దని సూచించారు. కాంగ్రెస్ నాయకులు అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడమే కాకుండా హామీలను ప్రశ్నించిన బిఆర్ఎస్ నేతలపై దాడులు చేయటం సిగ్గుచేటు అన్నారు. ఇలాగే దాడులు కొనసాగితే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

## మంగల్ పహాడ్‌లో జిపి కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని మంగళ్పహాడ్ గ్రామ పంచాయతీ కార్మికుడు గరిగేంట్ల శ్రీనివాస్ అనారోగ్యం తో ఇటీవల మృతి చెందారు. పేదరికంలో ఉన్నవారు ఇంటి పెద్దను కోల్పోవడం తో కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు.దీంతో గ్రామస్తులు,యువకులు ఆర్థిక సహాయం చేయాలని తలచి తలాఇంత పోగేసి మొత్తం రూ.80వేల నగదును మంగళ్పహాడ్ పంచాయతీ సెక్రటరీ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

## కేపిహెచ్‌బిలో ఘనంగా ముగిసిన సీఎం వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సవాలు

### ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఇంచార్జి బండి రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ లో జరిగిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సవాలు ఘనంగా ముగిసాయి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వాలీబాల్ జట్టులతో ఆర్మీ కి చెందిన క్రీడాకారులు సైతం ఈ పోటీల్లో పాల్గొన్నారు. మూడు రోజులపాటు హోరాహోరీగా జరిగిన ఈ పోటీల్లో వైజాగ్ కి చెందిన జట్టు ప్రథమ బహుమతిని పొందింది కూకట్పల్లి కాంగ్రెస్ నాయకుడు శేరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు తెలంగాణ ప్రభుత్వం విద్య తర్వాత క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి ఆటల పోటీలు జరగాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడిగా మోస్రా సాయి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



బీజేపీ యువమోర్చా ఎడపల్లి మండల అధ్యక్షుడిగా మోస్రా సాయిను నియమిస్తూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డిలు సాయికి నియామక పత్రాన్ని అందజేశారు.మోస్రా సాయి మండల స్థాయిలో బిజెపి పార్టీలో కీలకంగా పనిచేసి ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని వారు పేర్కొన్నారు. తనను యువజన మోర్చా మండల అధ్యక్షుడిగా నియమించినందుకు మోస్రా సాయి పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డిలకు,బిజెపి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మహిళా మోర్చా అధ్యక్షురాలిగా గొడుగు రాజ్యలక్ష్మిని,ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా గుండా శ్రీనివాస్ ను, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బేగరి కోటేశ్వర్ ను, ఎస్టిమోర్చా అధ్యక్షులుగా నేనావత్ రమేష్ ను,కిసాన్ మోర్చాఅధ్యక్షులుగా పిట్ల రాములను ఎంపిక చేసి వారికీ నియామక పత్రాలను అందజేశారు.



## రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నవీపేట్ మండల వాసి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నవీపేట్ మండలంలోని కోస్లి గ్రామానికి చెందిన యువకుడు మల్లికార్జున్ తన పట్టుదలతో రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యడు. టీఎస్పీఎస్సీ ద్వారా ఇటీవల విడుదలైన ఫలితాల్లో రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన మల్లికార్జున్ యువతకు ఆదర్శంగా నిలిచాడు.మధ్యతరగతి కుటుంబానికి చెందిన మల్లికార్జున్ తల్లిదండ్రులు తమ కుమారుడి మంచి భవిష్యత్తును కోరుతూ సివిల్ ఇంజినీరింగ్ చదివించారు. హైదరాబాద్‌లోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఉన్నత విద్యను పూర్తి చేసిన మల్లికార్జున్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూనే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాడు.ఆకృషి ఫలితంగా టౌన్ ప్లానింగ్ శాఖలో టిపిబిఓ గా,పంచాయత్ రాజ్ శాఖలో జెటిఓ గా రెండు ప్రభుత్వ ఉద్యోగాల్లో బాసర జోన్ కు ఎంపిక అయ్యాడు.ఈసందర్భంలో గ్రామ ప్రజలు,యువకులు, పెద్దలు మల్లికార్జున్‌ను అభినందిస్తూ అతని తల్లిదండ్రుల కృషిని ప్రశంసించారు.మల్లికార్జున్ విజయాన్ని చూసి మరింతమంది యువత కష్టపడే ఆదర్శం పొందాలని అని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ సందర్భంగా యువకుడు మల్లికార్జున్ మాట్లాడుతూ...తన విజయాన్ని తల్లిదండ్రుల ప్రోత్సాహం,తన శ్రమ,పట్టుదల,కృషి ఫలితంగా సాధించానని చెప్పాడు.తన విజయం యువతకు ఆదర్శం కావాలని యువత పోటీ పరీక్షలపై మరింత దృష్టి పెట్టాలన్నారు.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

### మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అమలులో భాగంగా పైలట్ ప్రాజెక్ట్ కింద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మధిర నియోజకవర్గం లోని చింతకాని మండల పరిధిలో రేపల్లెవాడ గ్రామాన్ని ఎంపిక చేయటం జరిగింది.దీనికి సంబంధించి రైతు భరోసా నిధులను గ్రామానికి చెందిన రైతుల ఖాతాలలో జమ చేశారు.దీని పట్ల గ్రామానికి చెందిన రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ప్రవేశపెట్టిన 24 గంటలు కాకముందే రైతుల ఖాతాలలో రైతు భరోసా జమ అయిందని, ఇది మాటల ప్రభుత్వం కాదు అని చేతల ప్రభుత్వం అని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని,అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగల అరెస్ట్

### వివరాలు వెల్లడించిన ఏసిపి వెంకట రాజారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




నిజామాబాద్ నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు ద్విచక్ర వాహనాల దొంగలను అరెస్టు చేసినట్లు ఏసిపి వెంకట రాజారెడ్డి వెల్లడించారు. జిల్లాలోని గుండారం పరిధిలోని శాస్త్రి నగర్ గ్రామానికి చెందిన తాడేం అనిల్ కుమార్, మరో ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 2024 జూన్ 24 న ఉదయం ఫిర్యాదుదారుడు నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ ముందు తన ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి వాకింగ్ కు వెళ్ళిన సందర్భంలో ఈ ద్విచక్ర వాహనం దొంగిలించబడిందని వివరించారు. తిరిగి వచ్చి చూసేసరికి వాహనం కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికిన ఫలితం లేకపోగా దీంతో ఈనెల 15న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ద్విచక్ర వాహనాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండడంతో మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంఠేశ్వర్లో ద్విచక్ర వాహనాల తనిఖీలు నిర్వహించారని తెలిపారు. వెంటనే ఎస్సై సిబ్బంది అతడిని పట్టుకుని తాను జలసాలకు అలవాటు పడి ఈ వాహనాలను దొంగిలించినట్లు ఒప్పుకున్నట్టు తెలిపారు. దీంతో అతనిని అరెస్టు చేసి నాలుగు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో వచ్చేనెల 5న ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఆహ్వానం పలుకుతూ సోమవారం దేవాదాయ శాఖ అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఆహ్వానపత్రికను అందజేశారు. దేవాదాయ శాఖ ఇంచార్జి ఏసీ రవీందర్ గుప్తా,ఆలయ ఈఓ వేణు కార్యదర్శి రఘు ఆలయ అర్చకులు సోమ వారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్వగృహంలో ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబందించిన గోడప్రతులను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నాయ కులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు రాధా కిషన్ గౌడ్ తదితరులున్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
28-01-2025


# భువనగిరి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్

- రాజకీయాలకతీతంగా మున్సిపాలిటీ అభివృద్ధి పరుస్తా
- సిబ్బంది స్థానికంగా ఉంటూ చిత్తశుద్ధితో పనిచేయాలి
- ఫిర్యాదులు వస్తే సహించేది లేదు
- భువనగిరి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి కే.గంగాధర్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



మున్సిపాలిటీ పాలకవర్గాల పదవీకాలం 26 జనవరి నటినండి ముగిసిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిలకు ప్రత్యేక అధికారులను నియమించింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల ప్రత్యేక అధికారిగా యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ కే.గంగాధర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత పురాతనమైన భువనగిరి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా యాదాద్రి జిల్లా అద్రం కలెక్టర్ కె గంగాధర్ సోమవారం పదవి బాధ్యతల చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ పి రామానుజన్ రెడ్డి అజపు కలెక్టర్ ను పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ హైదరాబాద్ కు సమీపంలో ఉన్న భువనగిరి మున్సిపాలి రాజకీయాలకతీతంగా అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. అంతేగాక తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అమలు పరిచేందుకు మున్సిపాలి లలో పని చేస్తున్న సిబ్బంది స్థానికంగా ఉంటూ అవినీతి ఆరోపణలకు తావివ్వకుండా పనిచేసి మంచి పేరు తేవాలని హితవు పలికారు. భువనగిరి మున్సిపాలిలోని 35 వార్డులలో మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నిర్దేశించిన పథకాలతోపాటు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు సంబంధించిన పనుల వివరాలను మున్సిపల్ పాలన అధికారాలకు తెలియజేస్తూ పనులు చేపడితే మునిసిపాలిటీకి మంచి పేరు వస్తుందని వివరించారు.

# త్వరగా శ్మశానవాటికల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు..

### ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లో పలు శ్మశానవాటికలను కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్ తో కలసి పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో హస్మత్ పెట్ లోని శ్మశాన వాటిక, ఓల్డ్ బోయినపల్లి డివిజన్ లో పలు శ్మశాన వాటిక లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది శ్మశాన వాటిక లో కొత్త బోర్లు, మంచి నీటి సదుపాయము , వాటర్ ట్యాంకులు, కాంపౌండ్ వాల్స్, స్ట్రీట్ లైట్లు రోడ్లు, ఆర్చ్, బర్నింగ్ ఫ్లాట్ ఫామ్, టాయిలెట్స్ తదితర సమస్యలు పై స్థానికులు కోరారు. ఎమ్మెల్యే కృష్ణా రావు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ఉన్నప్పుడు అన్ని శ్మశాన వాటిక టెండర్లు మంజూరు చేయడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటిన ఈ టెండర్ల కు పనులు జరగలేదు అని కావున స్మశాన వాటికలు పలు సమస్యలు వీలైనంత త్వరలో ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ భాయ్ డివిజన్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్, సయ్యద్ ఎజాజ్ భాయ్, రాజు భాయ్, జంగయ్య, నర్సింగ్ రావు, బాలరాజు, పిట్ల కదిరి, మట్టి శీను, రాజు గౌడ్, అశోక్, గుడి రాజు, సత్తన్న, నాగేష్, శివ అరుణ్ శ్రీనివాస్ రెడ్డి ఇతర సీనియర్ నాయకులు తదితరులున్నారు

# జర్నలిస్టుల విలువలను కాపాడండి


- బోర్ల వద్ద జర్నలిస్టుల పేర్లు చెప్పే వారిపై చర్యలు తీసుకోవాలి
- వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై ద్రుష్టి పెట్టండి
- తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు
- మా దృష్టికి వస్తే కేసులు నమోదు చేస్తాం: తహసీల్దార్ స్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జర్నలిస్టుల విలువలు దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్న వారి పట్ల చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధి బృందం మండల తహసీల్దార్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం కేపీహెచ్బీ కాలనీలోని మండల తహసిల్దార్ స్వామి నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ బోర్లు వేసే దగ్గర కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. జర్నలిస్టుల పేరుతో సామాన్యులను బెదిరించడమే కాకుండా ఉన్నతాధికారులకు కూడా ఫోన్లు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఇది సరైన చర్యలు కావనివారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పేరు చెప్పుకొని బెదిరింపులకు పాల్పడుతున్న వారికి కొందరు రెవెన్యూ సిబ్బంది కూడా వత్తాసు పలుకుతున్నారని ఫిర్యాదు చేశారు. సామాన్యులను ఇబ్బందుల గురిచేయడంలో జర్నలిస్టుల ముసుగులో ఉన్నవారికి వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నానాటికి దిగజారిపోతున్న జర్నలిస్టుల విలువలను కాపాడటంలో మండల మేజిస్ట్రేట్ గా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అడ్డదిడ్డంగా ఫోన్లు చేస్తూ ఇబ్బందుల కు గురి చేస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ స్వామి నాయక్ జర్నలిస్టుల సంఘాలు తీసుకుని నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొందరు చేస్తున్న తప్పుడు పనుల తో నిజమైన జర్నలిస్టులకు విలువ లేకుండా పోతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. జర్నలిస్టులు అందరు కలిసి తీసుకున్న నిర్ణయం మంచి పరిణామాలకు దారి తీస్తుందన్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నటువంటి తమ సిబ్బంది పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, సంఘం రాష్ట్ర నాయకులు దయసాగర్, నిమ్మల శ్రీనివాస్, లక్ష్మణ్ కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం ఏ కరీం, జర్నలిస్టుల సంఘం నాయకులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గంగరాజు, చంద్ర, సదా మహేష్, మాణిక్య రెడ్డి, నాగరాజు, హరిబాబు, సాగర్ రెడ్డి, హరి, పవన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# రావలసిన వేతనం ఇప్పించిన రవిసింగ్




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి ఇండస్ట్రీ పరిధిలోని “గ్లాడియేటర్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ కాంటాక్ట్ ఆఫీస్ హౌసింగ్ బోర్డ్, లులు మాల్‌లో సెక్యూరిటీ గార్డ్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, అబ్బాస్ సెక్యూరిటీ కార్మికుడు... అబ్బాస్ కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది... సెక్యూరిటీ గార్డ్ అబ్బాస్ కు రావలసిన గత సంవత్సరం నవంబర్ నెల వేతనం ఇవ్వాల్సి ఉండగా గ్లాడియేటర్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ కాంటాక్ట్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ గార్డ్ ను బెదిరించి పంపించేవాడు సెక్యూరిటీ కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన గ్లాడియేటర్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికుడికి గత సంవత్సరం నవంబర్ నెల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ గార్డ్ అబ్బాస్ కు రావాల్సిన వేతనం ఇప్పించడం జరిగింది... సెక్యూరిటీ గార్డ్ అబ్బాస్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# పతకాలు సాధించిన ఆల్ ఇండియా, సౌత్ జోన్ క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

### ఇంచార్జి విసి ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జె ఎన్ టి యూ హెచ్ యూనివర్సిటీలో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్వెన్ కి డో ఛాంపియన్ షిప్ లో పథకాలు సాధించిన క్రీడాకారులకు జెఎన్టిహెచ్ ఇన్చార్జి విసి ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి రజిత, కాంశ్య పథకాలు అందజేయడం జరిగింది. అలాగే జనవరి 16వ తేదీ నుండి 22 వరకు మద్రాస్ యూనివర్సిటీ తమిళనాడులో జరిగిన సౌ త్ జోన్ క్రికెట్ ఇంటర్ యూనివర్సిటీ చాంపియన్షిప్ జెఎన్టిహెచ్ యూనివర్సిటీ క్రికెట్ మెన్ టీం లో పాల్గొని మూడవ స్థానాన్ని సాధించి, రజత పథకం కైవసం చేసుకుంది. బహుమతిని ఇన్చార్జి విసి ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి ప్రధానం చేశారు. ఈ సందర్బంగా వీసి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల కు కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని మీరు అందరూ కలిసి జేఎన్టీయూహెచ్ కి మంచి పేరు తీసుకురావాలని జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొని పథకాలు సాధించి మీరు మంచి ఉద్యోగాలు పొంది జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని క్రీడాకారులను ఉద్దేశించి వారికి తగిన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో జెఎన్టిహెచ్ రెక్టార్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి, జేఎన్టిహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్ రావు, జెఎన్టిహెచ్ కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్ల గొండ అశోక్, టీకేఆర్ కాలేజ్ సెక్రెటరీ హరినాథ్ రెడ్డి, క్రికెట్ కోచ్ జాన్సన్, క్వెన్ కి డో కోచ్ బాబూలాల్ నాయక్ , డాక్టర్ సోమేశ్వర రావు పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించడం జరిగింది.

# భద్రాచలంలో జరిగే పిడియస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదంచేయండి

### ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు పృథ్వి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఫిబ్రవరి 4,5 తేదీల్లో భద్రాచలం పట్టణంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యూ ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు వృద్ధి పిలుపునిచ్చారు.వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పి డి ఎస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్స్ను నాగులంచ ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు పృథ్వీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజికించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి సారించడం లేదనే సత్యాన్ని రాష్ట్రంలో మేధావులు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు గుర్తించారని వారు అన్నారు. ఎందుకంటే రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మన విద్యా వ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గారు గుర్తించాలని ఆయన అన్నారు. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల 7500 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడిచిన చెల్లించకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పెనుమారంగా మారిందని వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సర్లను నియమించలేని పరిస్థితి ఉందని,ఖాళీగా ఉన్న ప్రొఫెసర్,టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయడం వదిలేశారని విశ్వవిద్యాలయాలలో కనీసం సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేసారు అని అన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో దేశంలో అందరికి సమానమైన,నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి యస్ యూ రాజీ లేని పోరాటాల నిర్వహిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగడానికి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనలు చేసి విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు ప్రసాద్, చింతకాని మండలం నాయకులు సురేష్, ప్రదీప్, మహేష్, నవీన్, ప్రసాద్, యశ్వంత్, పృథ్వి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ స్మారక పురస్కారం అందుకున్న రావి సురేందర్ రెడ్డి

### ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ స్మారక పురస్కారాన్ని అందుకున్న భువనగిరి రావి సురేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారుడుగా, ప్రజల మన్ననలు పొందిన ప్రొఫెసర్ కేశవరావు యాదవ్ పురస్కారాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా రావి సురేందర్ రెడ్డి సోమవారం భారత్ కాలేజ్ (వైఎంసిఏ) నారాయణగూడ లో ఆయన 92వ జయంతి సందర్భంగా మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ప్రముఖ విద్యావేత్త రావి సురేందర్ రెడ్డికి తెలంగాణ అమరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పురస్కారాన్ని అందజేసి ఘనంగా శాలువలుకప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం, ప్రజా గాయని విమలక్క, ప్రముఖ జర్నలిస్ట్ పాశం యాదగిరి తదితరులు పాల్గొని ఎంపిక చేసిన ఇతర ఉద్యమకారులకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1952 లో నిర్వహించబడ్డ ముల్కీ ఉద్యమం తధనంతరం 1969 లో సాగిన తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో విద్యార్థి దశలోనే రావి సురేందర్ రెడ్డి పిన్న ప్రయంలోనే ఉద్యమంలో పాల్గొన్నాడు. తదనంతరం అంతరించిపోయిన తెలంగాణ ఉద్యమాన్ని 1998 -1999 ప్రారంభమైన మలిదశ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమానికి భువనగిరి కేంద్ర బిందువు అయిందని అన్నారు. అప్పట్లోనే పోలీసు పారాలో స్వర్గీయ గద్దర్‌తో పాటు తెలంగాణ విశ్వవిద్యాలయాలయాలా లోని విద్యావేత్తలు ప్రొఫెసర్లతో నిర్వదిక సమావేశాలు నిర్వహించి తెలంగాణ ప్రజలకు కావలసిన అంశాలపై నిరంతరం చర్చించి మ్యానిఫెస్టోలు తయారు చేసిన రావి సురేందర్ రెడ్డి ఒకరిని వక్తలు వ్యాఖ్యానించారు. మలిదశ ఉద్యమానికి పునాది వేసిన వారిలో భువనగిరి రావి సురేందర్ రెడ్డి ఒకరని అన్నారు.అంతేగాక ప్రత్యేకత తెలంగాణ సాధన కోసం పోరాడిన వారిలో కేశవరావు జాదవ్ సేవలను సభలో పాల్గొన్న వ్యక్తులందరూ కొనియాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఆడిటోరియానికి కేశవరావు జాదవ్ పేరు పెట్టాలని కోరారు. కుటుంబ సభ్యులు ప్రజా ఉద్యమకారులు కేశవరావు జాదవ్ స్నేహితులు అభిమానులు శిష్యులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 28-01-2025


## విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు అందజేత..



### భద్రాద్రి జిల్లాలో ముగ్గురు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

తెలంగాణ ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం లో భాగంగా ఈ ఏడాది ఆగష్టు లో వివిధ ప్రాంతాలకు చెందిన వారు తమ ప్రాజెక్టు లను ఆన్ లైన్లో ప్రదర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 48 మంది ఎంపికయ్యారు. వీరిలో ముగ్గురు భద్రాద్రి జిల్లా నుంచి ఎంపిక కావడం విశేషం. చంద్రుగొండ మండలం పోకలగూడెం జడ్పీ స్కూల్ లో పదవతరగతి చదువుతున్న గుండా ప్రణీత్, హౌస్ క్లీనర్ ప్రాజెక్టు, ఎనిమిదవ తరగతి చదువుతున్న గుండా నిశాంత్ క్లోత్ డ్రయర్, (బట్టలు ఆరబెట్టే యంత్రం) తయారు చేసి పంపగా విలేజ్ ఇన్నోవేటర్ అవార్డు కు ఎంపికయ్యారు. వీరితో పాటు పాల్వంచ మండలానికి చెందిన ఎం డి సమీల్లాహ్ ఎంపికయినట్లు వారు తెలిపారు.. వీరికి ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పంచాయతీ సెక్రెటరీ పోలూరి నాగేశ్వరావు అవార్డు అందజేసి అభినందించారు.. ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు అవార్డు గెలుచుకోవడం పట్ల, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు..

## ఆధునిక వైద్యంలో ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న
# సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి.విజయ భార్గవ్

### యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజల హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కాకతీయ మెడికల్ కాలేజీలో సీనియర్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న డాక్టర్ జి విజయ భాస్కర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అత్యుత్తమ సేవలందిస్తూన్న డాక్టర్లకు ఇచ్చే జాతీయస్థాయి అవార్డును కాకతీయ కాలేజీ ప్రిన్సిపాల్ రామ్ కుమార్ రెడ్డి అందజేశారు. ప్రతి సంవత్సరం జాతీయ అంతర్ తీయ స్థాయిలలో ఆసియా లోని డాక్టర్ల లతో సౌత్ ఆసియా సర్జికల్ కేర్ సొసైటీ వారు 2024 లో అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలో 84వ ఏసీ కోన్ 2024 సదస్సును కన్వెన్షన్ సెంటర్ ఆగ్రాలో ఆధునిక వైద్యం, ఆధునిక ఫ్యాక్టరీ లలో ఆసియా దేశాల నుండి పాల్గొన్న సర్జికల్ ప్రొఫెసర్, జనరల్ మెడిసిన్ సర్జన్లను ఉద్దేశించి ప్రసంగించిన వారిలో ఉత్తమ ప్రసంగానికి అవార్డులను అందజేస్తారు. అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కు గ్రామానికి చెందిన సీనియర్ లెప్రస్కోపిక్ ప్రొఫెసర్, జనరల్



సర్జన్ జి విజయ భార్గవ్ ను ప్రతిష్టాత్మక ఆసియా అవార్డులను అందుకున్నారు. జనరల్, లేప్రోస్కోపిక్ సర్జన్ ఏ గాక ప్రొఫెసర్ ఆఫ్ జనరల్ సర్జరీ సీనియర్ ప్రొఫెసర్ గా కాకతీయ మెడికల్ కాలేజీ (వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో సీనియర్ ప్రొఫెసర్) గా పనిచేస్తున్నారు. కాలేజీ బెస్ట్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ గా మన్ననలను పొందుతున్నారు. గతంలో లండన్ లోని రాయల్ కాలేజీనుండి అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన వైద్యంపై పల్ ప్రసం గాలు చేసి పలు అవార్డులు పొందారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన ప్రొఫె సర్ డాక్టర్ జి.విజయ భార్గవ్ అంచలు అంచలుగా గ్రామీణ ప్రాంతాలు, భువనగిరి పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించిన డాక్టర్ విజయ భార్గవ్ పట్టువదలని విక్రమార్కుడిగా వైద్య విద్య అభ్యసించాలన్న లక్ష్యంతో ఎంబిబిఎస్ లో ఉచిత సీట్ పొంది, ఎమ్ ఎస్ (జనరల్ సర్జన్) గా హైదరాబాదులో విద్యార్థించి ఉస్మానియా ఆస్పత్రిలో, ప్రస్తుతం కాకతీయ ఎంజీఎం మెడికల్ కాలేజీలో సీనియర్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించడం, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలు అవార్డులు పొందడం పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

## వేయి గొంతులు లక్ష డప్పుల సాంస్కృతిక ప్రదర్శనకు సిద్ధం కావాలి

### పగిడిపల్లి రవీంద్ర మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షుడు కొమ్ము జాన్ రాజ్ మాదిగ అధ్యక్షతనఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాద్ నగరానికి ప్రతి గ్రామం నుంచి వంద ల సంఖ్యలో తరలిరావాలని అలాగే కృష్ణ మాదిగ కి వచ్చినటువంటి పద్మశ్రీ అవార్డుకి గాను గ్రామ మాదిగ పల్లె లో విజయోత్సవం చేసుకుంటూ కృష్ణ మాదిగ గారి ఫోటో కి పాలాభిషేకం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు గద్దల అనిల్ మాదిగ ,మండల ప్రధాన కార్యదర్శి వేప్పులహరికృష్ణ మాదిగ,గ్రామ మహిళలు పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## సీపీఎస్‌ను రద్దు చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వ ఉపాధ్యాయులకు సీపీఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని ఎడపల్లి మండల పిఆర్టియూ యూనియన్ డిమాండ్ చేసింది.ఈమేరకు యూనియన్ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎడపల్లి మండల పిఆర్టియూ యూనియన్ నాయకులు సోమవారం మధ్యాహ్న విరామ సమయంలో ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిటి అనూషను కలిసి ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అవుతున్న సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ...గత 20సంవత్సరాలుగా ప్రభుత్వ ఉ ద్యోగులకు సామాజిక భద్రత కరువై%శీ%దని, 2004లో ప్రవేశపెట్టిన ఈ విధానం కేవలం కార్పొరేట్లకు పెట్టుబడులు పెంచే పెన్షన్ విధానం అన్నారు.దీంతో ఉద్యోగ ఉపాధ్యాయులకు సామాజిక భద్రత లేకుండా పోతుందని వాపోయారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పాత పెన్షన్ అమలుకు హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ష్ విధానం అమలు చేస్తే ఉద్యోగ, ఉపాద్యాయ కుటుంబాలు ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాయిరెడ్డి, జనరల్ సెక్రటరీ గోవర్ధన్, మండల అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, జాయింట్ సెక్రటరీ బాలేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు, దత్తాత్రి, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రవికుమార్ లు తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరుకున్న కృష్ణ మృతదేహం

### మృతుడి స్వగ్రహం తుంగతుర్తి మండలం అన్నారంగా గుర్తింపు

### ఆరు నెలల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న మృతుడు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట లోని మామిళ్ళగడ్డ కు చెందిన వడ్లకొండ కృష్ణ(మాల బంటి )అనే యువకుడిని హత్య జరిగిన ఘటన తెలిసిందే. సూర్యాపేటలో పోస్టుమార్టం జరిగిన అనంతరం కృష్ణ మృతదేహాన్ని స్వగ్రామం అయినా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామానికి తీసుకువచ్చారు. మృతదేహంనీ తీసుకురావడంతో బంధువులు బోరున విలపించారు. పోలీసుల బందోబస్తు నడుమ మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## పెట్టుబడులపై ప్రగల్భాలే

(మొదటి పేజీ తరువాయి)..



రాలేద ని కేటీఆర్ తెలిపారు. అందుకే ప్రజలు మి మ్ముల్ని నమ్ముతలేరు, చేతనైతే ఎప్పటిలో గా పెట్టబడులు వస్తాయో చెప్పు, ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తా యో చెప్పు మేము సంతోషిస్తామని కేటీఆర్ ఎద్దేవ చేశారు. తెలంగాణకు పెట్టుబడులు వస్తే సంతోషించే వారిలో తాము ముందుం టాం, మాకంటే ఎక్కువ చేసి చూపెడితే మే ము నీకు సన్మానం కూడా చేస్తామని కేటీఆర్ అన్నారు. తమ పదేళ్ళ పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని కాంగ్రెస్ మంత్రులు అబద్దాలు అడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. 2021 లోనే మా ప్రభుత్వం ఆరు లక్షల 47 వేలకు పైగా కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని, ఆనాడు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నేటి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారని అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అన్ని రకాలుగా విద్యారంగాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. అప్పుడు 294 ఉన్న గురుకులాలు నుంచి వెయ్యికిపైగా పెంచుకున్నాం, ఐదు మెడికల్ కాలేజీలను జిల్లాకు ఒక మెడికల్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటు చేసుకున్నాం, ఒక ఫారెస్ట్ యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసి వాటికి మహనీయుల పేర్లు పెట్టుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు హామీ ఇచ్చి 400 రోజులు గడిచిన సందర్భంగా జనవరి 31 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గాంధీ విగ్రహాలకు నివాళులు అర్పించి నిరసన వ్యక్తం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల వైఫల్యాలను ప్రతి ఇంటికి తీసుకుపోవాలన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన శ్రీనిధి కి సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కంప్యూటర్ సైన్స్ 2023-24 మొదటి సంవత్సర విద్యార్థిని కుమారి శ్రీనిధి వార్షిక పరీక్షలలో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. 500 మార్క్ లకు గాను 496 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బుద్దీరాజ్ శాలువాతో సన్మానించారు. రెండవ సంవత్సరంలో కూడా రాష్ట్ర స్థాయి మార్కులు సాధించే విధంగా విద్య బోధన జరుగుతుందని కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు వెంకటేశ్వర్, అస్మ కౌసర్ అన్నారు.

## భగీరథ నీళ్లు లేక ప్రజల ఇబ్బందులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని 17గ్రామ పంచాయతీలకు గతవారం రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరాబంద్ అయింది. గ్రామ పంచాయతీ ట్యాంకర్లు ఉన్నా సరిపడా నీరు సరఫరా చేయడంలేదు.దీంతో స్థానికులు గత్యంతరం లేక పాత మినీ వాటర్ ట్యాంకులు,వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకొంటున్నారు.వారంరోజులుగా నల్లా నీళ్లు రాకున్నా పట్టించుకునే వారు లేరని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాగా,సింగూరు నీటి పంప్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ జాయింట్ తెగిపోయి లీకేజీ అవుతుందని,దీంతో భగీరథ నీటి సరఫరా ఆగిపోయిందని భగీరథ గ్రిడ్ అధికారులు చెబుతున్నారు.సింగూరులో మరమ్మత్తులు పూరయ్యాయని నేటి నుంచి భగీరథ నీరు అన్ని గ్రామాలకూ సరఫరా అవుతుందని వారు చెప్పారు.



## మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల హర్షం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో సోమవారం రాత్రి గ్రామ ఎంఆర్పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టపాకాయలు పేల్చి స్వీట్లు పంచి వర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ 30సంవత్సరాలుగా ప్రజా వ్యవహారాలు ఎస్సీ వర్గీకరణ కొరకు చేసిన సుదీర్ఘ పోరాటాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించి గౌరవించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో జోగొల్ల మోహన్, ఎర్రోళ్ల బాలు, నల్లోల సాయిలు, ఎర్రోళ్ల అంబయ్య, జోగోల చిన్న, హనుమాన్లు, ఎర్రోళ్ల వెంకటేష్, ఎన్ .భాస్కర్, గడ్డి మహేష్, కే. శివకుమార్, ఎర్రోళ్ల శ్రీను, ఎర్రోళ్ల బాల సాయి, ఎర్రోళ్ల మోహన్, ఎర్రోళ్ల రాములు, జె. రాజు ,జోగోల నరేష్ ,తదితరులు, పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్య అధికారి అవార్డు అందుకున్న గానుగుబండ నివాసి

### డాక్టర్ యనగందుల నాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా నాగారం మండలం పీహెచ్ సి వైదధికారి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్గ( ఎన్ యు హెచ్ఎం )గా బాధ్యతలు నిర్వహిస్తున్న తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామానికి చెందిన యనగందుల నాగరాజు జనవరి 26 రిపబ్లిక్డే సందర్భంగా ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆఫీస్ పరేడ్ గ్రౌండ్ లో కలెక్టర్ తేజస్ నందలాల్ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. డాక్టర్ నాగరాజుకు పలువురు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (28-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/28/2025 6:19 AM Page 9

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
28-01-2025



# నేరచరిత్ర కలిగిన వారికి ప్రోటోకాల్ పదవులా మాజీ ఎమ్మెల్యే మెచ్చా





- అలాంటి వారితో జిల్లాస్థాయి అధికారులు పర్యటించడం ఏంటి
- ప్రజా పాలన పేరుతో గ్రామాల్లో కాంగ్రెస్ గుండాయిజం చేస్తుంది
- నా బోర్డు నిదుల్లో అవకతవకలు జరిగాయి వెంటనే విచారణ చేపట్టాలి
- మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు
- దాడిని తీవ్రంగా ఖండించిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో గుండాయిజం చేస్తూ బిఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులకు దిగుతున్నారని. ఇది ముమ్మాటికి హేయమైన చర్య అని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బెండలపాడు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను పక్కదోవ పట్టిస్తుందన్నారు. వాటిని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై, గుండాలతో దాడులు చేయించడమే కాకుండా, తిరిగి తప్పుడు కేసులు సైతం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఎవరికి శ్వాసతం కాదని దానిని ఈ కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. దాడులు చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై తిరిగి దాడులు చేయటం పెద్ద పని కాదని. కానీ ఆ సంస్కృతి మాకు గానీ మా పార్టీకి గానీ లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఇలాంటి దాడులకు ఎప్పుడు పూనుకోలేదని ఇక ముందు కూడా జరగకుండా తమకు దిశా నిర్దేశాలు చేశారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఆ సంస్కృతి ఎక్కడ కనబడటం లేదన్నారు. అలాగే ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులు పై దాడి చేసిన వాళ్ళు గతంలో నేరచరిత్ర కలిగి ఉన్నారని వారు జైళ్లలో కూడా ఉండి వచ్చారని. అలాంటివారికి జిల్లా దిశా కమిటీ సభ్యులుగా చేర్చడమే కాకుండా అతనితో అధికారులు చట్టా పట్టాలు వేసుకొని తిరుగుతూ సభ్య సమాజానికి అధికారులు ఏం మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తన తప్పిదాలను తన అసమర్ధత పాలలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి నేర చరిత్ర కలిగిన వారికి పదవులు ఇచ్చి గ్రామాల్లో దాడులు చేయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దాడులు మానుకోకుంటే తిరిగి అదే రీతిలో సమాధానం చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ఈ మండలంలో నాబార్డ్ ద్వారా వచ్చిన నిధులు అవకతవకలు జరిగాయని తమ దృష్టికి వచ్చిందని దీనిని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కమిటీని వేసి విచారణ చేపట్టాలని అలాగే బిఆర్ఎస్ నాయకులు పై దాడి చేసిన వారిపై రౌడీషీట్ కూడా ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఖమ్మంలో చికిత్స పొందుతున్న మేడ మోహన్ రావు, పోడియం రవిని, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి హాస్పటల్ కి వెళ్లి పరామర్శించారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ రైతు సమన్ సమితి కార్యదర్శి నరుకుల్ల వాసు, ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, చాపలమడుగు రామరాజు, కేలోతు శ్రీనివాస్ నాయక్,బడిగల శ్రావణ్, పోశం హనుమంతురావు, గుగులోత్ రమేష్,కాకా లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఆశ్రయ సేవా సొసైటీ



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలో గల లక్ష్మీపురం గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులలో జరిగిన రోడ్డు ప్రమాదం లో గత వారంక్రితం మృతి చెందిన యంగల నవీన్ (25) యువకుడు కుటుంబానికి. 50 కేజీల బియ్యం 5.వేల రూపాయల నగదు ను గోవిందాపురం గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికుడు. మందా వెంకయ్య చేతులు మీదుగ ఆయన భార్యకు అందించారు. అనంతరం ఆశ్రయ సంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్ మాట్లడుతూ ఇంత చిన్న వయసు లో నవీన్ మృతి చెందటం చాలా బాధాకరం అని , ఇద్దరు పిల్లలు ను భార్య పరిస్థితి నీ చూసి విచారం వ్యక్తం చేశారు. లక్ష్మి పురం గ్రామం అంటే తన కుటుంబం లాగా భావిస్తానని ఇరుగు నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు. మందా వెంకయ్య, విజయ రాజు , మర్రి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గడ్డిపర్తి వెంకటేష్, నిజం రిపోర్టర్ యంగల గౌతం, ఇరుగు రమేష్, కుక్కల నిఖిల్, పాటిమళ్ళ వంశీ, ఇరుగు కిరణ్, నవీన్. కొరివి వంశి, తదితరులు పాల్గొన్నారు

# మొగ్గం జియో ట్యాగ్ లేని వారికి కొత్త జియో టాక్ దరఖాస్తు చేసుకోవాలి

యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత ఆర్ డిడి పద్మ




టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం పుట్టపాక గ్రామ చేనేత కార్మికులు మగ్గం నేసేవారు జియోట్యాగ్ నెంబర్ లేనివారు దరఖాస్తు చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత ఆర్‌డిడి పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత కార్మికులు మీ యొక్క ఆధార్ కార్డు జీరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జీరాక్స్, మొగ్గం నేస్తున్న ఫోటో, వీవర్ గుర్తింపు కార్డు జీరాక్స్, పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని ఈ వివరాలను భువనగిరి ఆఫీస్‌లో అంద జేయాలని తెలిపారు.

# సరస్వతీ నది పుష్కరాలకు రూ.25 కోట్ల నిధులు మంజూరు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం క్షేత్రంలో మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతీ నది పుష్కరాలకు రూ. 25 కోట్లు మంజూరు చేసినందుకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్‌లను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనులు చేపట్టి పుష్కరాలను విజయ వంతంగా నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం 2013లో వచ్చిన సరస్వతీ నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో గతంలో కంటే మిన్నగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా, అత్యంత వైభవోపేతంగా సరస్వతీ నది పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

ముక్తీశ్వరస్వామి దేవస్థానం ఈఓ మారుతిపై వేటు

సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదం నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులపై వేటుపడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదానికి సంబంధించి దేవాదాయశాఖ విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానం ఈఓ మారుతిపై బదిలీ వేటు పడింది. ఆలయ ఈఓను కరీంనగర్ జిల్లా మానుకొండూర్ గుట్టుదుద్దనపల్లి శ్రీఆంజనేయస్వామి ఆలయానికి దేవాదాయశాఖ అధికారులు బదిలీ చేశారు. మారుతి స్థానంలో కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయానికి గతంలో ఈఓగా పనిచేసి కొడవటంచ లక్ష్మీనరసింహ దేవస్థానానికి బదిలీ అయిన గ్రేడ్-1 అధికారిమహేశ్‌కు మళ్లీ బాధ్యతలు అప్పగించారు. అలాగే షూటింగ్ సమయంలో విధుల్లో ఉన్న అర్చకుడు రామకృష్ణకు అధికారులు నోటీసులు జారీ చేశారు. కాగా, ఈనెల 20వ తేదీన అనుమతి లేకుండా ముక్తేశ్వర ఆలయ గర్భగుడిలో సింగర్ మధుప్రియ ప్రైవేటు ఆల్బమ్ షూటింగ్ చేశారు. దీనిపై తీవ్ర వివాదం చెలరేగింది. సాధారణంగా కాళేశ్వర ఆలయంలో ఫొటోలు, వీడియోలు తీయడానికి అనుమతి ఉండదు. కానీ, ఎలాంటి అనుమతులు లేకుండా మధుప్రియ పాటలు చిత్రీకరించారు. దీంతో దేవాదాయశాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు..



# కస్తూర్బా బాలికల వసతి గృహం తనిఖీ చేసిన మండల అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల కేంద్రంలో గల కెవిజిబి పాఠశాలను సోమవారం మధ్యాహ్నం మండల అధికారులు తహసిల్దార్ అన్నిశెట్టి పున్నం చందర్, ఆర్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్, తనిఖీ చేశారు, పాఠశాలలో గల వంటగది ,సామాన్లు భద్రపరుచు గది, మధ్యాహ్న భోజనానీ, పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్య అందించాలని వారు సూచించారు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని, విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అవరోధించాలని వారు ఆకాంక్షించారు.

# హిందూ బ్రాహ్మణ సమాజంలో హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- మాదిగ సమాజం చైతన్య వంతులై ముందుకు రావాలి
- పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి
- వచ్చే నెలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ అమలు చేస్తున్న ఎస్సి వర్గీకరణపై సభ నిర్వహిస్తాం
- లిడ్ క్యాప్ కార్పొరేషన్ పేరుకు మాదిగలది.. లబ్ధి పొందేవారు రమేష్ చైన్ మార్వాడి, చౌదరిలు
- బిజెపి పాలిత రాష్ట్రాలల్లో, సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ కోసం కమిషన్ వేయాలి
- ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు మామిడాల సుదర్శన్



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భారత దేశవ్యాప్తంగా కలిగి ఉన్న మను సిద్ధాంత వాదులు నాడు, ఎస్సీ ఎస్టీలకు చెందాల్సిన హక్కుల సాధన కోసం వీరోచితంగా పోరాడిన మహాయుగపురుషుడు నాయకుడు బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు మామిడాల సుదర్శన్ పిలుపునిచ్చారు. దళిత వర్గాలకు చెందిన విద్యావంతులు, యువకులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. దేశంలోని దళిత వర్గాలు నూతనగా స్థానిక పారిశ్రామిక రంగాల పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అడుగులు వేయాలని కోరారు. దేశవ్యాప్తంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎస్సీ వర్గీకరణ జయంతి యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షుడు మామిడాల సుదర్శన్ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా దళిత మేధావుల జాయింట్ యాక్షన్ కమిటీ సారధ్యం జాతీయ స్థాయి నాయకులు, రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి వచ్చేది జిల్లా స్థాయి నాయకులు ముఖ్య నాయకులు ఎప్పటికప్పుడు సంభాషించుకొంటూ హక్కుల సాధన సాధన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు చెందిన వారు పారిశ్రామిక వేత్తలుగా మారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి భారీ స్థాయిలో సబ్సిడీ లబ్ధి పొందుతున్నారని, మాదిగ జాతి వద్ద డబ్బులు ఉంటేనే రాజ్యాధికారం పొందగలుగుతామని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్రంలోని లేట్ క్యాప్ సంస్థను మాదిగ లిడ్ క్యాప్ కార్పొరేషన్ గా మార్చే విధంగా ఉద్యమాలను రూపొందించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్లో మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మాదిగ లిడ్ క్యాప్ కార్పొరేషన్ నుండి లబ్ది పొందే విధంగా ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ న్యాయ విభాగ్ చైర్మన్ దేశాల భూపాల్, జాతీయ కార్యదర్శి, న్యాయవాది పర్రె పాటి యుగేందర్, రాష్ట్ర వైస్ చైర్మన్ డి రమేష్ లకు పిలుపు నిచ్చారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన ఉన్న దళితులు విద్యా , ఉపాధిఉద్యోగ, రాజకీయ వ్యాపార రంగంలో వెనుకబడిపోయారని అందుకుగాను ప్రతి 1000 మందిలో ఒక దళిత పారిశ్రామిక వేత్త సిద్ధమయ్యేందుకు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో సమసమాజ నిర్మాణం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి కవచం లాంటిదని కొనియాడారు. ముందుగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో వర్గీకరణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం కమిటీ వేయాలని, జస్టిస్ ఉషా మెహర కమిషన్ సూచనలను పరిగణలలో తీసుకావాలని కోరుతూ చేసిన డిమాండ్లను ఏకగ్రీవంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి కమిటీ తీర్మానించింది.. ఎస్సీ వర్గీకరణ జాతీయస్థాయి లో ఏర్పాటు చేస్తున్న ఐక్యవేదికల ద్వారా దళితులు ఏకమై తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ జాతీయ స్థాయి సమావే శానికి దళితుల న్యాయమైన డిమాండ్లకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీసీ నేత తంగళ్ళపల్లి రవికుమార్, ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి పాల్గొన్న మాదిగ సమాజానికి చెందిన నేతలను శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, దళిత సంఘాల నాయకులు, విద్యావేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999